


నేరెళ్ల ఘటనపై కేసీఆర్
మౌనం వీడాలి

- రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతోంది
- త్వరలో అమిత్‌షా పర్యటన
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్

5

ప్రజ్ఞాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతున్న లక్ష్మణ్

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సిద్దిపేట

20

బుధవారం 2 ఆగస్టు 2017

సౌఖ్యంగా..
సంతోషంగా

ఆహ్లాదకర వాతావరణంలో ఏర్పాటైన రైతు మార్కెట్

- పాతూర్ చౌరస్తాలో మార్కెట్ ఏర్పాటులో మంత్రి ప్రత్యేక చొరవ
- అన్ని సౌకర్యాల ఏర్పాటుతో జోరుగా విక్రయాలు
- జీవితాంతం రుణపడి ఉంటాం - చిన్న సన్నకారు రైతులు

కష్టపడి పండించిన ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను గజ్వేల్ నియోజకవర్గ రైతులు రాజీవ్ రహదారిపై విక్రయించేవారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అనే భయంతో వ్యాపారం సాగించేవారు. హరీశ్‌రావు 7 నెలల క్రితం గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి రూ.29 లక్షలతో మార్కెట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించారు. మార్కెట్‌తో పాటూ ప్రత్యేక వసతులు కల్పించడంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



మార్కెట్‌లో విక్రయాలు జరుపుతున్న రైతులు

సెంటర్‌స్ప్రెడ్‌లో..



దుబ్బాకలో అభివృద్ధి పనులపై
సీఎం ఆరా

- ఎమ్మెల్యే సోలిపేటకు ఫోన్

5



బోల్తాపడిన పోలీస్ వాహనం

ఎమ్మెల్యే సతీష్‌కుమార్
కాన్వాయ్‌లో ప్రమాదం

3

- బైక్‌ను ఢీ కొట్టి బోల్తా పడిన పోలీస్ ఎస్కార్ట్ వాహనం
- భార్యాభర్తలకు తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం
- ఏఎస్‌ఐకి స్వల్ప గాయాలు



గాయపడిన వెంకటమ్మ

ఒకే ఒక్కడు..

- నెలరోజుల సెలవులో సీపీ శివకుమార్
- గజ్వేల్, హుస్నాబాద్ ఏసీపీపోస్టులు ఖాళీ
- సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డిపైనే భారం
- సమర్థవంతంగా బాధ్యతల నిర్వహణ
- జిల్లా నలుమూలలా మిస్టరీల ఛేదన

5



సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డి



ఎవరీ ఉద్యోగులు..?

5

- పలు శాఖల్లో అడ్డగోలు నియామకాలు
- నోటిఫికేషన్లు లేకుండానే ఎంపిక
- అర్హత లేకున్నా ఎదురొచ్చిన అవకాశాలు
- ఆయా అధికారులదే కీలక పాత్ర
- రోజురోజుకు పెరుగుతున్న సంఖ్య
- రూ.8 వేల నుంచి రూ.18వేలదాకా వేతనం
- కొత్త జిల్లా ఏర్పాటుతో మారిన సీన్

మరణంలోనూ..!
ఒక్కటైన వృద్ధ దంపతులు

- 8 ఏళ్లుగా భార్యకు అన్నీ తానై సేవ చేసిన భర్త
- అనారోగ్యానికి గురికావడంతో ఆందోళన
- విష గుళికలు మింగి ఆత్మహత్య

వార్తమెయిన్‌లో

హైదరాబాద్‌కు లిఖిత్‌రెడ్డి

- యశోద, నిమ్స్ ఆస్పత్రుల్లో వైద్యపరీక్షలు
- రెండు, మూడురోజులపాటు మరిన్ని టెస్టులు
- త్వరలో నిమ్స్‌లోనే గుండెమార్పిడి శస్త్రచికిత్స



నిమ్స్‌లో లిఖిత్‌రెడ్డి

చేర్యాల : గుండె, శ్వాసకోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలుడు బోకూరి లిఖిత్‌రెడ్డిని ఉన్నత వైద్యపరీక్షల నిమిత్తం అధికారులు మంగళవారం హైదరాబాద్‌కు తరలించారు. 'ఆంధ్రజ్యోతి' కథనం నేపథ్యంలో చిన్నారికి ప్రభుత్వ ఖర్చులతో గుండె మార్పిడి ఆపరేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డిని సీఎం కేసీఆర్ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొమురవెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చెందిన ఆస్పత్రి సిబ్బంది.. అంబులెన్సులో ఉదయాన్నే గ్రామానికి చేరుకున్నారు. తల్లిదండ్రులు బోకూరి బాల్‌రెడ్డి, లావణ్యతో లిఖిత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వైద్యపరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత వైద్యుడితో పాటు రెవెన్యూ అధికారిని మంగళవారం కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వైద్యశాఖ ఉన్నతాధికారులు, ఆస్పత్రుల వైద్యులతో మాట్లాడారు. గంట గంటకు లిఖిత్ రెడ్డి వైద్యపరీక్షలపై ఆయన ఆరా తీశారు. పీహెచ్‌సీ వైద్యురాలు స్వప్నిక సమక్షంలో యశోద ఆస్పత్రి వర్గాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు లిఖిత్‌రెడ్డికి వైద్యపరీక్షలు జరిపారు. అనంతరం వైద్యశాఖ, ఉన్నతాధికారుల సూచన మేరకు నిమ్స్‌కు తరలించారు. అక్కడి వైద్య నిపుణులతో మాట్లాడి ఇతర వైద్యపరీక్షల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. రెండు మూడు రోజులపాటు వైద్య పరీక్షలు జరిపిన క్రమంలో శనివారం అనస్తీ షీయా వైద్యనిపుణులు బాలుడిని పరీక్షించనున్నారు. ఫలితాలకు అనుగుణంగా మంగళవారం వైద్యనిపుణుల బృందం సమావేశమై గుండె మార్పిడి ఆపరేషన్ విషయాన్ని నిర్ధారించనున్నారు.



కొమురవెల్లి పీహెచ్‌సీ అంబులెన్సులో హైదరాబాద్‌కు వెళుతున్న లిఖిత్‌రెడ్డి, తల్లిదండ్రులు



పందిరిసాగు విధానంలో లింగారెడ్డి చేపట్టిన తీగజాతి కూరగాయలు



బొప్పాయి తోట



బీరకాయల్ని సంచుల్లో నింపుతున్న కూలీలు

సేద్యం

మెలకువలతో సాగు..

లాభాలు బాగు

- తైవాన్ బొప్పాయి, పందిరిసాగు పద్ధతిలో కూరగాయలను పండిస్తూ మంచి రాబడులు సాధిస్తున్న రైతు
- ఆదర్శంగా నిలుస్తున్న అన్నదాత నలుసాని లింగారెడ్డి
- ప్రభుత్వం నుంచి చేయూత అంతంత మాత్రమే

మద్దూరు : చిన్నసన్నకారు రైతులు తక్కువ వ్యవసాయ భూమిలోనే సాధ్యమైనంత మేర ఎక్కువ దిగుబడి సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా ఉద్యాన పంట అయిన బొప్పాయితో పాటు కొన్ని కూరగాయాలను పందిరి సాగు విధానంలో పండిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. అలాంటి వారి మార్గంలోనే వెళ్తున్నారు మద్దూరు మండలం రేబర్తి గ్రామానికి చెందిన రైతు నలుసాని లింగారెడ్డి. 3 ఎకరాల్లో బొప్పాయి, మరో 3 ఎకరాల్లో పందిరిసాగు విధానంతో కూరగాయల సాగు ఆయన చేపట్టారు. మేలైన యాజమాన్య పద్ధతులననుసరించి అధిక లాభాలు అర్జిస్తున్నారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కాగా ఈ విధానం నేడు రైతులకు ఆర్థికంగా సత్ఫలితాలను అందిస్తోంది. నాణ్యమైన పంట ఉత్పత్తులతో పాటు అధిక దిగుబడుల్లోనూ గణనీయమైన వృద్ధి కన్పిస్తుండటంతో ఉద్యానశాఖ శాశ్వత పందిర్ల పథకం కింద రైతులకు రాయితీలు అందిస్తోంది. ఎకరాకు రూ. 2 లక్షలు పందిరిసాగుకు ఖర్చవుతోంది. 50 శాతం ఖర్చు ఉద్యాన శాఖ అందజేస్తుంది. గరిష్టంగా 2.5 ఎకరాలకు సబ్సిడీ పొందే వీలుంది.

తైవాన్ సాగుతో మంచి లాభాలు

బొప్పాయి సాగు.. రైతులకు లాభాల పంట పండిస్తుంది. మేలైన యాజమాన్యం పాటించిన తోటల్లో రైతుకు ఎకరాకు 40 నుంచి 50 టన్నుల దిగుబడి వస్తుంది. ఇతర పండ్ల తోటల కన్నా బొప్పాయి సాగులో మెరుగైన రాబడి వస్తోంది. తైవాన్ రకాల రాకతో సాగు రూపురేఖలు మారిపోయాయి. ఈ రకానికి దేశీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. బొప్పాయి సాగులో 90 శాతం ఈ తైవాన్ రకం ఆక్రమించింది. ఇక రైతు లింగారెడ్డి ముందుగా 3 ఎకరాలకు సరిపడా తైవాన్ బొప్పాయి సీడ్ తెచ్చుకున్నారు. సొంతంగా నర్సరీ ఏర్పాటు చేసుకుని అందులో మొక్కల్ని పెంచారు. 45 రోజుల తర్వాత సిద్ధం చేసుకున్న భూమిలో ఎకరాకు 1024 మొక్కల చొప్పున 3 ఎకరాల్లో నాటారు. తోట సాగుకు డ్రిప్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మొక్కలకు కావాల్సిన ఎరువుల్ని డ్రిప్ పద్ధతుల ద్వారా అందిస్తూ వైరస్ తెగుళ్లు సోకకుండా పలు జాగ్రత్తలు పాటిస్తున్నారు. ఎకరానికి రూ. 2 లక్షల ఆదాయం అందివస్తుండటంతో పాటు రూ. 35 వేల నుంచి రూ. 40 వేల సాగు ఖర్చు వస్తుందన్నారు. ప్రతి 15 రోజులకు కోత అందివస్తుండటంతో హైదరాబాద్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

పందిరిసాగుతో అధిక దిగుబడులు

పాదుజాతి కూరగాయలు నేలమీద సాగుచేస్తే గాలి వెలుతురు సోకక చీడపీడల బెడద ఎక్కువై దిగుబడి అంతంత మాత్రంగానే ఉంటుంది. వర్షాలు అధికంగా ఉన్న సందర్భాల్లో పంటలపై ఆశలు వదులుకోవాల్సి వస్తుంది. కానీ పందిరిసాగు విధానంతో ఆ సమస్యలుండవు. మొక్కలు ఆరోగ్యమైన పెరుగుదలతో పాటు దిగుబడి గణనీయంగా పెరుగుతుంది. కాగా లింగారెడ్డి 3 ఎకరాల్లో పందిరిసాగు చేపట్టి తీగజాతి బీర, కాకరవంటి కూరగాయలు పండిస్తున్నాడు. పందిరిసాగు విధానంలో కూలీల కొరతతో పాటు డ్రిప్ పద్ధతి, మల్చింగ్ విధానంతో కలుపు లేకుండా ఉంటుందని ఆయన చెబుతున్నాడు. వారవారం కూరగాయల్ని కోసి దగ్గర్లోని మార్కెట్‌కు తరలిస్తూ హోల్‌సేల్‌గా మారు వ్యాపారులకు కిలోకు రూ. 30 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకుంటూ ఎరువుల్ని సమర్థంగా వాడుకునే వీలుంటుందన్నారు. తక్కువ నీటితో ఎక్కువ పంటల్ని సాగుచేసుకోవచ్చంటున్నారు. ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణలు చేపడితే చాలా కాలం పంట దిగుబడులు పొందవచ్చంటున్నాడు లింగారెడ్డి.

సబ్సిడీ కోసం దరఖాస్తు చేసినా అందలేదు



వరంగల్ జిల్లాలో ఉన్నప్పుడు ఉద్యానశాఖకు పందిరిసాగుకు సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకున్నా. అయితే జిల్లాలు మారడంతో సిద్దిపేట జిల్లాలోకి మద్దూరు మండలం చేరిది. ఇక్కమళ్లీ ఉద్యానశాఖ అధికారుల జాడ తెల్సుకుని దరఖాస్తు చేశా. వరంగల్ జిల్లా నుంచి అక్కడ సబ్సిడీ తీసుకోనట్టుగా నో డ్యూ సర్టిఫికెట్ తెమ్మన్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగినా లబ్ధి చేకూరలేదు. పందిరి విధానంతో సాగు చేపట్టే రైతులకు అధికారులు సబ్సిడీ అందజేస్తే మరింత మంది ఈ సాగు చేపట్టడానికి ముందుకు వస్తారు. ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తున్నా అధికారులు కనికరించకపోవడం బాధాకరం.

– లింగారెడ్డి, రైతు

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఉద్యమిస్తాం

ఉద్యోగపర్వం

- పాండు, పౌర సరఫరాల హమాలీ సంఘం నాయకుడు



నారాయణఖేడ్ : పౌర సరఫరాల హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఉద్యమిస్తాం. కొన్ని దశాబ్దాలుగా పౌర సరఫరాల శాఖలో హమాలీ కార్మికులుగా చాలామంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పని చేసిన మేరకే హమాలీ ఇస్తున్నారు. అలా కాకుండా తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రతి నెలా వేతనం ఇవ్వాలి. ప్రజాపంపిణీ పథకాన్ని ఆహార భద్రతా చట్టంగా అమలు చేయాలి. ప్రస్తుతం చౌక ధరల దుకాణాల ద్వారా కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారు. అలా కాకుండా 14 రకాల నిత్యావసరాలను సరఫరా చేయాలి. ప్రభుత్వం ప్రస్తుతం అవలంబిస్తున్న విధానాలతో హమాలీలు వీధిన పడే పరిస్థితి నెలకొంది. అందువల్ల ఉద్యోగులుగా గుర్తించడమే కాకుండా రూ.10 వేల బోనస్ ఏటా ఇవ్వడమే కాకుండా 50 సంవత్సరాలు వయస్సు పైబడిన వారికి ప్రతి నెల రూ.3 వేల పెన్షన్ ఇవ్వాలి. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలి.


ఆలయంలో దర్శనమయ్యాక కూర్చొని లేస్తేనే ఫలితం

- గురుజ్యోష్షి, పురోహితుడు



భక్తి

నారాయణఖేడ్: ఆలయంలో దేవుడిని దర్శించుకున్నాక తీర్థ ప్రసాదాలు స్వీకరించి శఠగోపాన్ని తలపై పెట్టించుకున్న అనంతరం ఆలయం ఆవరణలో కొద్దిసేపు కూర్చొవాలి. ఇలా చేస్తేనే దేవాలయానికి వచ్చిన ఫలితం దక్కుతుంది. ఆలయంలో భగవంతున్ని ప్రశాంతత , పుణ్యం కోసం దర్శించుకుంటాం. దర్శనం తరువాత కొద్ది సేపు ఆలయంలో ప్రశాంతతో కూర్చొని దేవుడిని స్మరించుకోవాలి. అప్పుడే మనం చేసే పనుల్లో తప్పుఒప్పుల గురించి ఆలోచించగల్గుతాం. దీంతో సరియైన మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగుతాం. అందువల్ల దేవాలయంలో దేవుడిని దర్శించుకున్నాక ఒకట్రెండు నిమిషాలు కళ్లుమూసుకొని దేవుడిని తలచుకుంటే చేస్తే మంచి ప్రయోజనాలు కలుగుతాయి.



ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కాన్వాయ్‌లో ప్రమాదం

- ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టి బోల్తాపడిన ఎస్కార్ట్ వాహనం
- భార్యాభర్తలకు తీవ్ర గాయాలు, భార్య పరిస్థితి విషమం
- ఏఎస్ఐకి స్వల్ప గాయాలు





బోల్తాపడిన పోలీస్ వాహనం, వివరాలు తెలుపుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్/హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కు ఎస్కార్ట్‌గా వస్తున్న పోలీసు వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో భార్య,భర్తలతో పాటు ఏఎస్ఐ గాయాల పాలయ్యారు. మహిళ పరిస్థితి విషమంగ ఉండటంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మంగళవారం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హుస్నాబాద్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీకి హన్మకొండ నుంచి వస్తున్నారు. ఎమ్మెల్యేకు ఎస్కార్ట్‌గా వస్తున్న పోలీసు బోలోరో వాహనం హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ క్రాసింగ్ చేరుకోగానే హుస్నాబాద్ నుంచి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామమైన అక్కన్నపేట మండలం మల్లంపల్లికి వెళ్తున్న జక్కుల చంద్రయ్య, వెంకటమ్మ దంపతులు సడెన్‌గా తమ వాహనాన్ని క్రాస్ చేశారు. ఎక్సెల్‌ను తప్పించేందుకు ప్రయత్నించగా పోలీసు జీపు వెనుక భాగం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి పల్టీ కొట్టింది. దీంతో చంద్రయ్య, వెంకటమ్మ ఎగిరిపడడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. బోల్తాపడిన వాహనంలో ఉన్న ఏఎస్ఐ మోతిరాం, డ్రైవర్ రవీందర్ గాయపడ్డారు. ఎస్కార్ట్ వెనుక వాహనంలో ఉన్న ఎమ్మెల్యే, వెంటనే మరో పోలీసు వాహనాన్ని రప్పించి క్షతగాత్రులను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, ప్రమాదంలో వెంకటమ్మ కాలు విరిగిపోయింది. కాలి బొటన వేలు పూర్తిగా దెబ్బతింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యాధికారి సౌమ్య ఎమ్మెల్యేకు చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో ప్రభుత్వాఆసుపత్రికి తరలి వచ్చి ఎమ్మెల్యేను సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్కర్ట్ వాహనం సైరన్ వేసుకొని వస్తున్నప్పటికీ గ్రహించకుండా ద్విచక్ర వాహనంపై వస్తున్న వారు క్రాస్ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. జీపు డ్రైవర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించి వారిని తప్పించే ప్రయత్నంలో సడన్ బ్రేక్ వేయగా జీపు పల్టీ కొట్టిందని తెలిపారు. సంఘటనను కళ్ళరా చూసి తీవ్ర ఆందోళనకు గురయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. కాగా, ఆందోళనకు గురైన ఎమ్మెల్యేకు వైద్యం అందించారు.






గాయపడిన చంద్రయ్య, వెంకటమ్మ

డ్రైవర్‌పై కేసు నమోదు

ఎమ్మెల్యేకు ఎస్కార్ట్‌గా వస్తున్న పోలీసు వాహన డ్రైవర్ రవీందర్ నిర్లక్ష్యంతోనే ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టి భార్యాభర్తలు గాయపడేందుకు కారణమయ్యాడని చంద్రయ్య, వెంకటమ్మ బంధు వుల ఆరోపించారు. వారి ఫిర్యాదుమేరకు రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సంజయ్ తెలిపారు.

నేడు గోపాలకృష్ణమూర్తి సంస్మరణం



గోపాల కృష్ణమూర్తి (ఫైల్)

సిద్ధిపేట కల్చరల్: సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర పండితులు కాసుల గోపాల కృష్ణమూర్తి సంస్మరణ కార్యక్రమాన్ని నేడు సిద్దిపేట జిల్లాలోని కొండపాక మండలం కుకునూరుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆయన అభిమానులు మంగళవారం తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గోపాలకృష్ణమూర్తికి సోమవారం దశాహం, మంగళవారం ఏకాదశాహం కార్యక్రమాలు నిర్వహించామని, బుధవారం ద్వాదశాహం కార్యక్రమాలు ఆయన స్వగృహంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతం, తెలుగు భాషల్లో మంచి పట్టున్న కాసుల గోపాలకృష్ణమూర్తి ఎన్నో సంస్కృత గ్రంథాలను అనువదించారు. పురాణ కాల పత్రాల్లోని అంశాలను కూడా అనువదించి భాషాభిమానుల ముందుంచిన గొప్ప వ్యక్తి కాసుల గోపాలకృష్ణమూర్తి అని వారు కొనియాడారు. గోరఖ్‌పూర్‌లోని గీతా ప్రెస్‌కు కూడా ఆయన సేవలందించారని తెలిపారు. ప్రఖ్యాత పండితులు, ఆధ్యాత్మిక వేత్త కాసుల విశ్వనాథశాస్త్రి తనయులైన గోపాలకృష్ణమూర్తి తెలుగు పండితుడిగా మూడు దశాబ్దాల పాటు సేవలందించారని ఆయన అభిమానులు తెలిపారు.

డిగ్రీ అడ్మిషన్లకు గడువు 3కు పొడిగింపు

సిద్ధిపేట టౌన్: డిగ్రీ కళాశాలల్లో ఆన్‌లైన్ మూడో విడత అడ్మిషన్లకు గడువు విద్యాశాఖ ఈ నెల 3కు పొడిగించింది. జూన్ 24న ప్రారంభమైన మూడో విడుత జూన్ 31 చివరి తేదిగా ప్రకటించారు. అయితే కళాశాలల్లో అడ్మిషన్లను పెంచుటకు 3 వరకు పొడిగించారు. ఎంసెట్, ఇతర ఎంట్రన్స్‌లలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు డిగ్రీలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకోలేదు. కొంత మంది విద్యార్థులు కళాశాలల్లో అడ్మిషన్ తీసుకున్నా ఇతర ఎంట్రెన్స్‌లో ర్యాంకులు సాధించటంతో అడ్మిషన్లు రద్దు చేసుకున్నారు. దీంతో కళాశాలల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొదటి రెండు విడతల్లో దరఖాస్తు చేసుకోని, గత విడతల్లో సీటు రాని విద్యార్థులు మూడో విడుతలో దరఖాస్తు చేసుకోవచ్చు. గతేడాది ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో ఆగష్టు 14 వరకు అడ్మిషన్లకు అవకాశం కల్పించారు. కాగా, మొదటి రెండు విడతల్లో కళాశాలల్లో సుమారు 50 శాతం అడ్మిషన్లు పూర్తయ్యాయి.

జిల్లా స్థాయి టెన్నికాయిట్ జట్ల ఎంపిక

సిద్ధిపేట రూరల్: తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ఇంటర్ డిస్ట్రిక్ మూడో సబ్ జూనియర్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రదాన కార్యదర్శి కాటం శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 3న ఉదయం 10గంటలకు జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలు ప్రారంభమవుతాయన్నారు. మంగళవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపికలో పాల్గొనే క్రిడాకారులు ఒక్కో పాఠశాల నుంచి ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలు మాత్రమే హాజరవ్వాలన్నారు. 14 సంవత్సరాల లోపుగల బాలబాలికలు 2003 ఏప్రిల్ 1 తర్వాత జన్మించిన వారై ఉండి, బర్త్ సర్టిఫికేట్, దానిపై పాఠశాల హెచ్‌ఎం సంతకం చేసి ఉండాలన్నారు. ఆధారు కార్డు, మూడు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు దరఖాస్తుకు పొందు పర్చాలన్నారు. ఎంపిక చేయబడిన నలుగురు బాలబాలికలు నిజామాబాద్ జిల్లా నిర్మల్ మండలంలోని బాల్కోండ గ్రామంలో నిర్వహించే చాంపియన్ షిఫ్ టోర్నమెంట్‌లో పోటి పాడాల్సి ఉంటుందన్నారు.

హనుమాన్ ఆలయంలో చోరీ



దొంగతనం జరిగింది ఈ గుడిలోనే

చేర్యాల: మండలంలోని ముస్త్యాల గ్రామంలోని హనుమాన్ ఆలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. హుండీని ధ్వంసంచేసి సుమారు రూ.10వేలు నగదు అపహరించుకుపోయారు. ఆలయంలోని హుండీని మద్దూరు రోడ్డులోని ఓ వ్యవసాయబావి వద్ద ధ్వసమయి ఉండడాన్ని స్థానికులు మంగళవారం గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఏడాదిగా హుండీలో జమ అయిన డబ్బును తీయలేదని, సుమారు రూ.10-15 వేలు ఉంటాయని వారు తెలిపారు. కాగా, ఆలయ ఆవరణలో దుండగులు మద్యం సీసాలను వదిలివెళ్లారు.

రెడ్డీస్ ల్యాబ్‌లో కొమురవెల్లివాసి దుర్మరణం

- ఇద్దరికి గాయాలు





మహేశ్ (ఫైల్), మహేశ్ మృతదేహం

జిన్నారం, చేర్యాల: హైద్రాబాద్ బొల్లారంలోని ప్రముఖ ఫార్మా కంపెనీ రెడ్డీస్ యూనిట్-3 ల్యాబ్‌లో సోమవారం రాత్రి గ్యాస్ రియాక్టర్ పేలి కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన సార్ల మహేశ్(20) దుర్మరణం చెందాడు. కొమురవెల్లికి సార్ల శ్యామల-మల్లయ్యల రెండో కుమారుడైన మహేశ్ ఏడాదిన్నర క్రితం రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగంలో చేరాడు. రోజువారీలాగే సోమవారం రాత్రి విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ల్యాబ్ లోని గ్యాస్ రియాక్టర్ పేలింది. గాయాలపాలైన ముగ్గురిని ఆసుపత్రిలో చేర్చగా చికిత్సపొందుతూ మహేశ్ మృతిచెందాడు. విషయం తెలిసిన మహేశ్ కుటుంబ సభ్యులు హైద్రాబాద్‌కు వెళ్లారు. యాజమాన్యంతో మాట్లాడి పోస్టుమార్టం నిర్వహింపచేసిన అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. కాగా, ప్రమాదంలో గాయపడ్డ మరో కార్మికుడు వెంకటరమణ చికిత్స పొందుతుండగా, శ్రీనాథ్ అనే కార్మికుడు డిశ్చార్జి అయినట్లు జిన్నారం సీఐ సతీష్‌రెడ్డి తెలిపారు.

కుటుంబ కలహాలతో యువతి ఆత్మహత్య

ములుగు: ములుగు మండలం తానేదార్‌పల్లి గ్రామంలో మంగళవారం కుటుంబ కలహాలతో విసుగుచెందిన ఓ యువతి ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది. బైలింపూర్ గ్రామ పంచాయతీ మధిర గ్రామమైన తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన మన్నె శైలజ(16), ఇంట్లో జరిగిన కుటుంబ కలహాలతో సోమవారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడగా గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీశైలం తెలిపారు.

వసతి గృహంలో చేతి పంపుకు మరమ్మతు

- స్పందించిన జడ్పీ వైస్ చైర్మన్ సారయ్య

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నంగునూరు: పాలమాకుల ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి కష్టాలపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి మంగళవారం జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య స్పందించారు. హాస్టల్ లోని చేతి పంపును మరమ్మతు చేయించారు. సింగిల్ ఫేజ్ బోర్ మోటార్‌ను కూడా బాగు చేయించి, అక్కడే ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నుంచి నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు అవసరమైన పైపులైన్ ఏర్పాటు చేయాలని సారయ్య అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు కొలతలు తీసుకున్నారు. రెండు రోజుల్లో నల్లా కనెక్షన్ ఇస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేశ్ తెలిపారు. కాగా, మంగళవారం ఉదయమే వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. దీంతో కొంత మేరకు విద్యార్థులకు నీటి కష్టం తీరిందని చెప్పవచ్చు.



మరమ్మతు అనంతరం చేతి పంపు ద్వారా నీటిని పడుతున్న విద్యార్థులు, పక్కన జడ్పీ వైస్ చైర్మన్ సారయ్య.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కొండపాక: కొండపాక మండలం దుద్దెడ శివారులో దర్గా కమాన్ సమీపంలో రాజీవ్ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కోహెడకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి మోటార్ సైకిల్‌పై సిద్దిపేటకు వెళ్తుండగా అదుపు తప్పి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది మహేందర్, రమేశ్ ఆయనను సిద్దిపేట ఆసుపత్రిలో చేర్పించారు.

గాయపడిన శీనివాస్‌రెడ్డి



‘ఏసురత్నం సేవలను మరువలేం’

• జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్



మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్

సిద్ది పేట టౌన్: సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారి ఏసురత్నం చేసిన సేవలను మరువలేమని జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక సీసీ గార్డెన్‌లో జరిగిన ఏసురత్నం పదవీ విరమణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏసురత్నం సౌమ్యుడు, మంచి గుణవంతుడని కొనియాడారు. ఆయన జిల్లా అధికారిగా అందరికీ ఆదర్శంగా నిలిచాడన్నారు. ఆర్టీవో, డీటీవోగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించారన్నారు. ఆయన చేస్తున్న మంచి పనులను చూసిన సీఎం కేసీఆర్ మరో రెండు సంవత్సరాలు పదవీకాలాన్ని పొడగించారన్నారు. డీఆర్‌వో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏసురత్నం పదవీ విరమణ అయినా జిల్లాతో సంబందాలు ఉండాలని చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో పదవి విరమణ పొందిన అధికారుల సేవలను , సూచనలను వినియోగించుకోవడం కోసం ప్రత్యేకంగా ఒక కార్యాలయాన్ని కేటాయించినట్లు చెప్పారు. ఏసురత్నం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో తాను ప్రతి కార్యక్రమాన్ని చాలా ఆలోచించి, అన్ని జాగ్రత్తలు తీసుకొని నిర్వహించానన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు తనపై నమ్మకం ఉంచి తనకు మరో రెండు సంవత్సరాలు పదవిని పొడగించారన్నారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఈ సందర్భంగా జేసీ పద్మాకర్, డీఆర్‌వో చంద్రశేఖర్‌లతో పాటు అధికారులు, రవాణా శాఖ సిబ్బంది ఏసురత్నం దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌వీఐ రామేశ్వర్‌రెడ్డి, ఏఎమ్‌వీఐ జోసెఫ్ ఆల్ట్, సివిల్ సప్లై జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ఓఎస్‌డీ బాల్‌రాజు, డీపీవో సురేష్, సీఐ సైదులు, జనార్ధన్, రాముకుమార్, చారి, రవాణా శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కృషి

• బీసీ,ఎస్సీ జిల్లా అభివృద్ధి అధికారులు రాంరెడ్డి,చరణ్‌దాస్



వసతి గృహాల సలహా సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, అధికారులు

హుస్నాబాద్ :బీసీ, ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కృషి చేస్తున్నామని బీసీ,ఎస్సీ జిల్లా అభివృద్ధి అధికారులు రాంరెడ్డి, చరణ్ దాస్‌లు తెలిపారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వసతి గృహాల సలహా సంఘాల సమావేశం ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా హుస్నాబాద్, కోహెడ మండలాల్లోని హాస్టళ్ళలోని విద్యార్థుల ప్రవేశంపై చర్చించారు. అనంతరం రాంరెడ్డి,చరణ్‌దాస్‌లు విలేకరులతో మాట్లాడారు.జిల్లాలో 22 బీసీ హాస్టళ్లు ఉన్నాయని ఇందులో 17 బాలురు, 5బాలికలు ఉన్నాయని 2100మంది విద్యార్థులు ప్రవేశం పొందారని,ఇంకా 160సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.ఎస్‌ఎంహెచ్‌లు 4బాలికలు,4బాలురు ఉన్నాయన్నారు.జిల్లాలో 25 ఎస్సీ హాస్టళ్లు ,5మేనేజ్‌మెంట్ హాసళ్లు ఉన్నాయని, హాస్టళ్లలో 2,559 విద్యార్థులు ప్రవేశం పొందరన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి,ఎంపీపీ మంగ,ఉప్పుల స్వామి, జడ్పీటీసీ పిలక్ష్మన్,శనిగరం సర్పంచ్ శ్రీధర్ ఉన్నారు.

సిద్దిపేట డీటీవోగా రామేశ్వర్‌రెడ్డి

సిద్ది పేట క్రైం:సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారిగా చిట్టి రామేశ్వర్‌రెడ్డి మంగళవారం నియమితులయ్యారు. ఇక్కడే ఎంవీఐగా పనిచేస్తున్న ఆయనకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఇంతకుముందు డీటీవోగా పనిచేసిన ఏసురత్నం పదవీవిరమణ పొందారు. రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వాహనాలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, వాహనదారులు లైసెన్స్ పొందాలని సూచించారు.

సిద్దిపేటను ఆరోగ్య జిల్లాగా మార్చాలి

• సిద్దిపేట జిల్లా డీఆర్‌వో చంద్రశేఖర్
• ఎన్‌సీడీ రెఫరల్ శిబిరం ప్రారంభం
• ప్రత్యేక చొరవ తీసుకుంటున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ పి. వెంకట్రామారెడ్డి



శిబిరాన్ని ప్రారంభించి, వైద్య సేవలపై వివరాలు తెలుసుకుంటున్న డీఆర్‌వో చంద్రశేఖర్

సిద్ది పేట కల్చరల్: సిద్దిపేటను ఆరోగ్య జిల్లాగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని సిద్దిపేట జిల్లా డీఆర్‌వో చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్) రెఫరల్ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సిద్దిపేట జిల్లాలోని కొండపాక, తొగుట మండలాల్లో 4825 మందికి వైద్యపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ వైద్య పరీక్షల్లో కెన్సర్, మధుమేహం, బీపీ, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతంకు సంబంధించిన రోగులున్నట్లు నిర్ధారణకు వచ్చామన్నారు. జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరించి రిపోర్టు వచ్చిన ఆధారంగా వారికి అవసరమైన చికిత్సలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేకంగా కెన్సర్ రోగులను గుర్తించి హైదరాబాద్ లోని ఎంఎన్‌జి కెన్సర్ ఆస్పత్రి లో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెఫరల్ శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవడం ఇది 3వ జిల్లా అన్నారు. జిల్లాలో 30 ఏళ్ల పైబడి ఉన్న 3 లక్షల పైచీలుకు మందికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని దీనికి ప్రజలంతా సహకరించాలని కోరారు. గతంలో వైద్యులు , రోగులను రెఫరల్ మాత్రం చేసేవారని, కాని నేడు వైద్య చికిత్స అందించి రోగి నయమయ్యేంతవరకు ఆశా, ఎఎన్‌ఎంలు తోడుగా ఉంటారని ఆయన తెలిపారు. ఆనంతరం వైద్యులు కాశీనాథ్, ఎన్‌సిడి పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ ప్రతి నెల మొదటి, మూడో మంగళవారంను రెఫరల్ డే గా గుర్తించి చికిత్సలు అందించేందుకు ప్రయత్నిస్తామన్నారు. శిబిరం ఏర్పాటుకై జిల్లా కలెక్టర్ పి. వెంకట్రామారెడ్డి ప్రత్యేక చొరవ చూపి, రాష్ట్ర కుటుంబ, ఆరోగ్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జిల్లా ఆస్పత్రిలో రెఫరల్ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని సూచించారని వారు తెలిపారు. మంగళవారం నిర్వహించిన శిబిరానికి 154 మంది వచ్చారని, వీరిలో సిర్సినగండ్ల గ్రామానికి చెందిన ఇద్దరికి కెన్సర్ అని తేలడంతో హైదరబాద్‌లోని ఎంఎన్‌జి ఆసుపత్రికి పంపించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఆండ్‌హెచ్‌వో ప్రవీణ్ చందర్, వైద్యులు క్రాంతి, సుచేతాలక్ష్మి, శివలత, రామ్మోహన్, డీపీవోలు జగన్నాథరెడ్డి, శ్రీనివాస్, రవీందర్, కొండపాక, తొగుట మండలాల ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

‘ఎర్రవల్లి’ గిన్నిస్‌బుక్ రికార్డు సాధించాలి

• సీఎం దత్తత గ్రామంలో విప్లవాత్మక మార్పు
• వ్యవసాయ, పాడి పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందాలి
• ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చింది
• రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రమౌళి



గ్రామసభలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రమౌళి

మర్కుక్/జగదేవ్‌పూర్: సీఎం కే సీఆర్ దత్తత గ్రామమైన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామం భవిష్యత్తులో గిన్నీస్ బుక్ రికార్డు సాధిస్తుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చంద్రమౌళి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఎర్రవల్లి గ్రామంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన గ్రామజ్యోతి గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ఎర్రవల్లి గ్రామం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలైన కూడు, గూడులలో ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు రావడం ఈ గ్రామ ప్రజల అదృష్టమన్నారు. అసలు ఇది ఎర్రవల్లి గ్రామమేనా అనిపించే విధంగా ఉందన్నారు. ఎర్రవల్లి గ్రామంలో విప్లవాత్మక మార్పు జరిగిందన్నారు. ఈ మార్పు అసాధారణమైనదని చంద్రమౌళి పేర్కొన్నారు. సీఎం దత్తత గ్రామాలలో వ్యవసాయ, పాడిపరిశ్రమ మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే విత్తనోత్పత్తి కేంద్రంగా రూదిద్దుకుంటున్నాయని, విత్తన కంపెనీల సహకారంతో కాకుండా గ్రామస్థులే స్వయంగా విత్తనాలు సిద్ధం చేసుకోవాలని, పాడిపరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఎర్రవల్లిలో జరిగిన అభివృద్ధితో ప్రజల జీవన విధానంలో ఎంత మార్పు వస్తుందన్నారు. గ్రామంలోని ప్రజలతో ప్రణాళికను రూపొందించడానికే గ్రామజ్యోతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికాంరి చంద్రమౌళి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌బాబు, యూనిసెఫ్ ప్రతినిధి దీపక్ కుమార్ డే, రిటైర్డ్ ప్రొఫెసర్ సూర్యనారాయణరెడ్డి, టీఎస్‌పార్డ్ రాజయ్య, రాజేశ్వర్, ప్రతినిధులు నర్సింహారెడ్డి, రెడ్డిజార్జ్, జడ్పీటీసీ రామచంద్రం, సర్పంచ్ భాగ్యబాల్‌రాజు, ఎంపీటీసీ భాగ్యమ్మవెంకటేశం, వీడీసీ ఛైర్మన్ కిష్టారె డ్డి, వైస్‌చైర్మన్ తుమ్మ కృష్ణ, ఆయా గ్రామాల కార్యదర్శులు స్వప్న, మౌన, రాధ, శ్రీనివాస్, ఏవో రమేశ్, ఈవోఆర్డీ రాంరెడ్డి, గ్రామ నాయకులు చాకలి రాములు, మొండి సత్తయ్య, గీసు మల్లేశ్ తదితరులున్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే ‘మన ఊరు- మన ప్రణాళిక ’

• యూనిసెఫ్ ప్రతినిధి దీపక్ కుమార్ డే



దీపక్ కుమార్ డే

జగదేవ్‌పూర్: మన ఊరు- మన ప్రణాళికలో ప్రజలను భాగస్వాములను చేయడం అభినందనీయమని యూనిసెఫ్ ప్రత్యేక ప్రతినిధి దీపక్ కుమార్ డే పేర్కొన్నారు. మంగళవారం సీఎం దత్తత గ్రామం ఎర్రవల్లిలో జరిగిన గ్రామజ్యోతి గ్రామసభకు హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన ప్రణాళికలు గ్రామస్థులతోనే చేయడం బాగుందన్నారు. గ్రామంలోని సమస్యలు అన్నీ తెలిసిన గ్రామస్థులు సమస్యలను ప్రస్తావిస్తూనే వాటి పరిష్కారానికి కూడా ప్రణాళిక రూపొందిస్తారని గ్రామసభ ఆమోదంతో ప్రణాళికలను సిద్ధం చేసి వాటి అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. . గ్రామీణ ప్రాంతాలలో బాలల సమస్యలు పరిష్కరించడం, బాలకార్మికులు లేకుండా చూడడం, బాల్య వివాహాలు జరుగకుండా చూడడంతోపాటు గర్భిణుల సమస్యలపై కూడా పనిచేయడం జరుగుతుంద న్నారు. గర్భిణులకు పౌష్ఠికాహారం అందించే విధంగా యూనిసెఫ్ కృషి చేస్తుందన్నారు. ఆరోగ్య సమాజ నిర్మాణమే ధ్యేయంగా తాము పనిచేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యూనిసెఫ్ ప్రతినిధులు నర్సింహారెడ్డి ఉన్నారు.

దుబ్బాకలో అభివృద్ధి పనులపై

సీఎం ఆరా

• ఎమ్మెల్యే సోలిపేటకు ఫోన్

దుబ్బాక: దుబ్బాక నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సీఎం కేసీఆర్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డికి ఫోన్‌చేసి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దుబ్బాక నియోజకవర్గంలో రాయితీ గొర్రెల పంపిణీని వేగవంతంగా కొనసాగించడంపై ఆయన అభినందించారు. ఎంతమందికి పంపిణీ చేశారని, కొనుగోలులో ఎలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని ఎమ్మెల్యే సీఎం కేసీఆర్‌కు వివరించారు. మిషన్‌భగీరథ పనుల పురోగతిపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమేరకు పనులు పూర్తయ్యాయో ఎమ్మెల్యే వివరించారు. త్వరితగతిన పనులను పూర్తిచేయాలని కేసీఆర్ సూచించారు



భూమిని అప్పగిస్తూ సంతకాలు చేస్తున్న జస్టిస్ స్వరూప్‌రెడ్డి

ప్రభుత్వం ముంపు


బాధితుల పక్షాన ఆలోచించింది

• నిర్వాసితులకు ప్రభుత్వం ఎంత ఇచ్చినా తక్కువే
• ప్రాజెక్ట్ పూర్తయితే ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం
• రిటైర్డ్ హైకోర్టు జడ్జి పాములపర్తి స్వరూప్‌రెడ్డి

గజ్వేల్‌అర్బన్: కొండపోచమ్మ ముంపు బాధితుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించిందని హైకోర్టు విశ్రాంత జడ్జి పాములపర్తి స్వరూప్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా తన కుటుంబానికి చెందిన దాదాపు 30 ఎకరాల భూమిని ఆయనే స్వయంగా ముందుకొచ్చి మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రభుత్వానికి అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కొండపోచమ్మసాగర్ నిర్మాణంలో భాగంగా ముంపు బాధితులకు రూ.12లక్షల నష్టపరిహారం చెల్లించడం ఒక రకంగా ఆమోదయోగ్యమైనదేనన్నారు. నిజానికి ముంపు బాధితులకు ఎంత నష్టపరిహారం చెల్లించినా తక్కువేనని కానీ చట్టప్రకారం ప్రభుత్వం వ్యవహరించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. చట్టాలను పక్కనబెట్టి ముంపు బాధితుల పక్షాన ఆలోచించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములను అప్పగించారని, కేవలం పదిరోజుల్లోనే భూసేకరణ ప్రక్రియపూర్తవ్వడమే ఇందుకు నిదర్శనమన్నారు. మేధావులు ప్రజల పక్షాన ఆలోచించాలని, ప్రజలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయొద్దని కోరారు. తన కుటుంబం నుంచి 30 ఎకరాల భూమిని ప్రాజెక్ట్ నిమిత్తం ఇస్తున్నామని, ప్రాజెక్ట్‌ల నిర్మాణం పూర్తయితే మాప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని స్వరూప్‌రెడ్డి అన్నారు. అనంతరం గజ్వేల్ ఆర్డీవో విజయేందర్‌రెడ్డి నష్టపరిహారానికి సంబంధించిన చెక్కును జస్టిస్ స్వరూప్‌రెడ్డికి అందజేశారు. ఆయనవెంట టీఆర్ఎస్ నాయకులు హరిపంతులు, కనకయ్య, స్వరూప్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఉన్నారు.

రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తాం

• జిల్లావ్యాప్తంగా రెవెన్యూ యంత్రాంగం సిద్ధం : జేసీ



గజ్వేల్‌అర్బన్/రాయపోల్: జిల్లాలో రెవెన్యూ రికార్డులను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని జేసీ కలెక్టర్ పద్మాకర్ అన్నారు. రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. తహసీల్దార్ కార్యాలయాలను పరిశీలించిన ఆయన రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గురువారం నుంచి జిల్లాలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్డీవోల పర్యవేక్షణలో తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది మోకా వెరిఫికేషన్ చేస్తూ రికార్డులను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ రె వెన్యూ రికార్డుల ప్రక్షాళనతో గ్రామాల్లో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు భూసమస్యలు సైతం పరిష్కారమయ్యే అవకాశముందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యం గా రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఆయనవెంట రాయ పోల్, దౌల్తాబాద్ తహసీల్దార్లు కిషన్‌సింగ్, విజయప్రకాశ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఒకే ఒక్కడు..

• నెలరోజులు సెలవులో సీపీ శివకుమార్
• గజ్వేల్, హుస్నాబాద్ ఏసీపీ పోస్టులు ఖాళీ
• సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డిపైనే భారం
• సమర్థవంతంగా బాధ్యతల నిర్వహణ
• జిల్లా నలుమూలలా మిస్టరీల ఛేదన

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట: సిద్దిపేట కమిషనరేట్‌కు పోలీస్ అధికారుల కొరత ఏర్పడింది. గతేడాది అక్టోబర్ నుంచి హుస్నాబాద్ ఏసీపీ పోస్టు ఖాళీ ఉండగా నెలన్నర క్రితం గజ్వేల్ ఏసీపీ పోస్టు ఖాళీ అయ్యింది. తాజాగా పోలీస్ కమిషనర్ శివకుమార్ నెలరోజులపాటు సెలవు పెట్టారు. ప్రస్తుతం భారమంతా సిద్దిపేట ఏసీపీ నర్సింహారెడ్డిపై పడింది.

సెలవులో సీపీ.. కీలక పోస్టులు ఖాళీ

సిద్దిపేట జిల్లా ఏర్పాటుతో పోలీస్ కమిషనరేట్ హోదా కూడా దక్కింది. తొలికమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్ ప్రస్తుతం నెలరోజుల పాటు దీర్ఘకాలిక సెలవుపెట్టారు. ఈ నెల1 నుంచి 30 రోజులు సెలవులో ఉంటున్నట్లు తెలిసింది. ఇన్‌చార్జి బాధ్యతలను సంగారెడ్డి ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డికి అప్పగించినట్లు సమాచారం. కరీంనగర్ జిల్లా నుంచి సిద్దిపేట జిల్లాలో విలీనమైన హుస్నాబాద్ నూతన పోలీస్ డివిజన్‌గా ఏర్పడింది. అప్పటి నుంచి ఇప్పటిదాకా హుస్నాబాద్‌కు ఏసీపీ పోస్టును నియమించలేదు. అదే విధంగా గజ్వేల్ ఏసీపీ పోస్టు కూడా ఖాళీగానే ఉంది. ఇటీవల కుకునూరుపల్లి ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి ఆత్మహత్య విషయంలో గజ్వేల్ ఏసీపీ గిరిధర్‌ను బదిలీ చేశారు. కొత్త ఏసీపీని నేటికీ నియమించలేదు.

ఒక ఏసీపీ.. మూడు డివిజన్లు

ఏసీపీ నర్సింహారెడ్డి కొత్త జిల్లా ఆవిర్భావం నాటి నుంచి సిద్దిపేట ఏసీపీగా పూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అదే రోజు నుంచి హుస్నాబాద్ ఇన్‌చార్జి ఏసీపీగా ఉన్నారు. ఈ రెండు డివిజన్లకు సంబంధించిన కార్యకలాపాలు, కేసుల ఛేదనలో కీలకంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. గజ్వేల్ ఏసీపీ గిరిధర్ బదిలీ అయ్యాక ఆ బాధ్యతలు కూడా నర్సింహారెడ్డే మోస్తున్నారు. పోలీస్ కమిషనర్ శివకుమార్ సూచనలు, ఆదేశాలతో మూడు డివిజన్లపై తనదైన ముద్ర వేశారు. తాజాగా పోలీస్ కమిషనర్ శివకుమార్ నెలరోజుల పాటు సెలవు పెట్టడంతో మరింత భారం పడే అవకాశం ఉంది. 3 డివిజన్లతోపాటు జిల్లాకు పెద్దన్న పాత్రను పోషించాల్సి ఉంటుంది.

భారం ఉన్నా.. బాధ్యతల్లో మిన్న

పోలీస్‌శాఖలో కౌంటర్ ఇంటలిజెన్స్ విభాగంలో సుదీర్ఘ కాలం పనిచేసిన ఏసీపీ నర్సింహారెడ్డి జిల్లాపై పూర్తి పట్టుసాధించారు. పరిశోధనాత్మక వ్యవహారాల్లో ముందుంటూ పలు మిస్టరీలను ఛేధించారు. నయీం అనుచరులుగా ముద్రపడిన వారిని వెలుగులోకి తెచ్చి కటకటాల్లోకి పంపించారు. ఇటీవల మావోయిస్టు సానుభూతిపరులుగా అంటకాగిన వాళ్లను, తుపాకులతో సహ పట్టుకున్నారు. మూడు డివిజన్లలోనూ కీలకమైన హత్యకేసులను సులభంగా ఛేధించారు. అంతర్‌రాష్ట్ర దొంగలను కూడా మాటు వేసి సిద్దిపేట ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. సీఎం కేసీఆర్ సొంత జిల్లా కావడం, మంత్రి హరీశ్‌రావు బందోబస్తు విషయంలోనూ విమర్శలు లేకుండా చూసుకుంటున్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, షీ టీంను సక్రమంగా నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారు. తనకంటూ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకొని 24గంటల నిఘాను పటిష్టం చేశారు.

ఎవరీ ఉద్యోగులు?

• పలు శాఖల్లో అడ్డగోలు నియామకాలు
• నోటిఫికేషన్లు లేకుండానే ఎంపిక
• అర్హత లేకున్నా ఎదురొచ్చిన అవకాశాలు
• ఆయా అధికారులదే కీలక పాత్ర
• దినదినానికి పెరుగుతున్న సంఖ్య
• రూ.8 వేల నుంచి 18వేల దాకా వేతనం
• కొత్త జిల్లా ఏర్పాటుతో మారిన సీన్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట: సిద్దిపేట కొత్త జిల్లాగా ఏర్పాటు కావడంతో ఉద్యోగుల కొరత ఏర్పడింది. దీంతో కొందరిపైనే అధిక ఒత్తిడి పెరిగింది. ఇద్దరు చేసే పనిని ఒకరే చేయాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయి. దీనిని ఆసరాగా చేసుకొని పలు శాఖల్లో కొత్త ఉద్యోగాలకు తెరలేపారు. ఫలితంగా ఔట్‌సోర్సింగ్ పేరిట ఉద్యోగులు అడుగుపెట్టారు.

ఎలాంటి నోటిఫికేషన్ లేకుండానే

జిల్లాల విభజన సమయంలో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అంతా భావించారు. అయితే ఆయా శాఖలకు సంబంధించి టీఎస్‌పీఎస్సీ, డిపార్ట్‌మెంటల్ నోటిఫికేషన్లు విడుదల చేసి ఉద్యోగులను ఎంపిక చేసే ప్రక్రియ నడుస్తున్నది. అయితే సిద్దిపేట జిల్లాలోని కొన్ని శాఖల్లో డాటా ఎంట్రీ ఆపరేటర్లుగా, డ్రైవర్లుగా, అసిస్టెంట్లుగా, సూపర్‌వైజర్లుగా, ల్యాబ్ టెక్నీషియన్లుగా కొంతమంది దొడ్డిదారిన నియమితులయ్యారు. వీరిని ఆయా శాఖలకు సంబంధించిన అధికారులే ఎంపిక చేసినట్లు తెలుస్తున్నది. ఉద్యోగాల కోసం ఎంతోమంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. కానీ ఆయా శాఖల అధికారులు తమ విభాగంలో భర్తీ చేయాల్సిన చిన్నాచితక పోస్టుల ప్రకటనలు జారీ చేయడం లేదు. తమకు తెలిసినవారిని, తోటి ఉద్యోగుల బంధువులకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. ఫలితంగా అనర్హులకు కూడా చోటు దక్కుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వైద్యశాఖపై ఇప్పటికే ఆరా

జిల్లావైద్యశాఖతోపాటు ఏరియా ఆస్పత్రి, ఎంసీహెచ్ ఆస్పత్రుల్లో నిబంధనలకు విరుద్ధంగా కొంత మంది ఉద్యోగులను ఎంపిక చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కలెక్టర్‌కు కూడా ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. ఏరియా ఆస్పత్రిలో పనిచేసే ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి బంధువుకు అదే శాఖలో అవకాశం వచ్చింది. మరికొందరిని సైతం నోటిఫికేషన్ లేకుండానే ఉద్యోగాల్లోకి ఆహ్వానించారు. వీరికి సంబంధించిన పూర్తి వివరాలు కూడా వైద్యశాఖలో



అందుబాటులో లేవు. అయినా వీరికి కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధికారుల దాటవేత ధోరణి

రూ.8వేల నుంచి రూ.18వేల వరకు ప్రభుత్వం నుంచి వేతనాలు పొందుతున్న ఉద్యోగుల గురించి సమాచారం చెప్పడానికి అధికారులు దాటవేత ధోరణిని ప్రదర్శిస్తున్నారు. వైద్యశాఖతో పాటు మిగతా శాఖల్లో కూడా ఎడాపెడా ఉద్యోగులను తీసుకున్నారు. వీరికి సంబంధించిన వివరాల గురించి అధికారులు చెప్పకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి అన్ని శాఖల్లో కొత్త జిల్లా ఏర్పాటు తర్వాత తీసుకున్న ఉద్యోగుల వివరాలు ఆరా తీయాల్సిన అవసరం లేకపోలేదు. ఆయా శాఖల అధికారులే తమ అధికారంతో ఈ ఉద్యోగులకు అవకాశం కల్పించినట్లు అర్థమవుతున్నది.

నేరెళ్ల ఘటనపై కేసీఆర్ మౌనం వీడాలి

• రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతోంది
• త్వరలో అమిత్‌షా పర్యటన
• బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్

గజ్వేల్‌అర్బన్: నేరెళ్ల ఘటనపై సీఎం కేసీఆర్ మౌనం వీడాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నేరెళ్ల బాధితులను పరామర్శించేందుకు కరీంనగర్ వెళ్తున్న క్రమంలో గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌లోని హరితా హోటల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే బలపర్చిన అభ్యర్థికి మద్దతు ఇచ్చినా రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగానే చూస్తామన్నారు. రాష్ట్రంలో పాలన పోలీసుల చేతుల్లోకి వెళ్లిందన్నారు. నేరెళ్ల ఘటనకు బాధ్యులైన లారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ఆవేశంలో దాడి చేసిన దళితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం, గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం తనయుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా అటు బాధ్యత గల మంత్రి, ఇటు బాధ్యత గల ముఖ్యమంత్రి నోరు విప్పకపోవడం ఏమిటని ప్రశ్నించారు. నేరెళ్ల ఘటనకు బాధ్యులైన లారీ యజమానులపై చర్యలు తీసుకొని దళితులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలు తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, మరో వైపు డ్రగ్స్ మాఫియాలు తెలంగాణనుఏలుతున్నాయని ఇదంతా జరుగుతుంటే అమాయక ప్రజలపై మాత్రం పోలీసులు రాజ్యమేలుతున్నారని, తెలంగాణలో నడుస్తుంది పోలీసు రాజ్యమేనన్నారు. రాష్ట్రంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటించను న్నారని లక్ష్మణ్ తెలిపారు. బీజేపీని సంస్థాగతంగా తెలంగాణలో బలోపేతం చేసేందుకు జాతీయ పార్టీ దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని, త్వరలోనే పార్టీని బలోపేతం చేసేందుకు 2019 ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. 2019లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరేసి తెలంగాణ ను అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తమ్‌రెడ్డి, జర్నలిస్టుయూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పెర ప్రసాద్‌రావు, కుర్మ సంఘం రాష్ట్ర నాయకులు స్వామి, బీరయ్య తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి
6
సిద్దిపేట
సిద్దిపేట ● బుధవారం 2 ఆగస్టు 2017
దుబ్బాక । తొగుట । దౌల్తాబాద్ । మిరుదొడ్డి । చేర్యాల । కొమురవెల్లి

సినిమాలు

సిద్దిపేట	
బాలాజీ	గౌతమ్‌నంద
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	వాసుకి
వెంకటేశ్వర	నిన్నుకోరి

దుబ్బాక	
శ్రీనివాస	గౌతమ్‌నంద
చేర్యాల	
బాలాజీ	గౌతమ్‌నంద



ప్రజా సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

● గొర్రెల పంపిణీలో ముత్తిరెడ్డి, బోడకుంటి



గొర్రెలనెత్తుకున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, ఎమ్మెల్సీ బోడకుంటి

చేర్యాల: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు అన్నారు. కొమురవెల్లి మండలంలోని అయినాపూర్ గ్రామంలో మంగళవారం అయినాపూర్, పోసాన్ పల్లి, మర్రిముచ్చాల, గురువన్నపేట గ్రామా లకు చెందిన గొల్లకుర్మలకు గొర్రెలను వారు పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం మిషన్ కాకతీయ ద్వారా చేపట్టనున్న గ్రామ చెరువు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. చేతి, కులవృత్తుల పరిరక్షణకు నిధులు కేటాయించి వారి జీవన ప్రమాణాల పెంపుదలకు సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారన్నారు. భావి తరాల మనుగడకు చేపట్టిన హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, సర్పంచులు పబ్బోజు విజేందర్, రాణి, రాజనర్సు, ఎంపీటీసీ కనకమ్మ, ఎంపీడీవో రాంప్రసాద్, తహసీల్దారు శ్రీనివాస్, కొమురవెల్లి టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భిక్షపతి, నాయకులు మల్లేశం, కృష్ణ, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి గొల్లకుర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

● టీఆర్‌ఎస్వీ మండల కన్వీనర్ మంగోలు చంటి



నమోదు రశీదులను చూపుతున్న విద్యార్థులు

చేర్యాల: టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదుకు విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నదని టీఆర్‌ఎస్వీ మండల కన్వీనర్ మంగోలు చంటి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు విద్యా సంస్థల్లో సభ్యత్వ నమోదు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ చిత్త శుద్ధితో కృషిచేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బంగారు తెలంగాణ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ పట్టణాధ్యక్షుడు ఒగ్గు శ్రీశైలం, ఆకుల రాజేశ్, అవుశర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షలు విరమించిన హమాలీలు

● సివిల్ సప్లై అధికారులతో

హమాలీ కార్మికుల చర్చలు సఫలం

దుబ్బాక/మిరుదొడ్డి: దుబ్బాక, మిరుదొడ్డి మండలాల్లో సివిల్ సప్లై హమాలీ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను మంగళవారం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు విరమించారు. హైద్రాబాద్‌లో సివిల్ సప్లై అధికారులతో హమాలీ కార్మికుల చర్చలు సఫలమవడంతో ఏడు రోజులుగా దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక, మిరుదొడ్డి హమాలీకార్మికులు సత్తిరెడ్డి, చిన్నరాజు, బుచ్చయ్య, కనకరాజు, బాలయ్య, బుచ్చయ్య, కనకయ్య, రాజు, మల్లయ్య, యాదగిరి, చంద్రయ్య, బలరాం మల్లయ్య, యాదగిరి, చంద్రయ్య, బలరాం, నర్సింలు, యాదయ్య, స్వామి, కనకయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ సబ్సిడీ తొలగింపుపై నిరసన

● కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను

దహనం చేసిన సీపీఎం నాయకులు



చేర్యాలలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

చేర్యాల: వంట గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసేందుకు తీసుకుంటున్న చర్యలను నిరసిస్తూ మంగళవారం చేర్యాలలో సీపీఎం నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. సీపీఎం జిల్లా నాయకురాలు దాసరి కళావతి మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు విధానాలకు లోబడి పేద, మధ్య తరగతి కుటుంబాలకు వంట గ్యాస్‌పై ప్రతీ నెలా రూ.4 పెంచాలని చూడటం తగదన్నారు. కార్యక్రమంలో కొంగరి వెంకట్‌మావో, పోలోజు శ్రీహరి, రాళ్లబండి భాస్కర్, అరుణ్‌కుమార్, రాంప్రసాద్, దండమైన పోశయ్య, మంచాల నారాయణ, హస్గర్, నూర్ఫీ, కనకయ్య పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేపట్టాలని నిరసన

కొమురవెల్లి రూరల్: కొమురవెల్లి మల్లన్న ఆలయ స్వాగత తోరణం సమీపంలోని రాజీవ్ రహదారికి ఆనుకుని ఉన్న బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ మంగళవారం సీపీఎం నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు కళావతి మాట్లాడుతూ, రాజీవ్ రహదారి గుండా కొమురవెల్లికి నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారన్నారు. స్వాగత తోరణం సమీపంలో రోడ్డు దెబ్బతినడంతో పాటు సిగ్నల్స్ లేక ప్రయాణికులు అయోమయం చెందుతున్నారన్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, చెరుకు రమణారెడ్డి, తేలు మల్లేశం, తాడూరి మల్లేశం, కృపాకర్, సాయిలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత మోర్చా మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్

చేర్యాల: బీజేపీ దళిత మోర్చా చేర్యాల మండలాధ్యక్షుడిగా బొర్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రామునిపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సొంటిరెక్కల కిషన్, గిరిక నర్సింహులు, కార్యదర్శిగా బంగారు కర్ణాకర్‌లను మంగళవారం బీజేపీ మండలాధ్యక్షుడు నర్ర మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికయ్యారు.

ఏబీవీపీ దుబ్బాక బాగ్ కన్వీనర్‌గా కరుణాకర్



కరుణాకర్

దుబ్బాక: ఏబీవీపీ దుబ్బాక బాగ్ కన్వీనర్‌గా మిరుదొడ్డికి చెందిన కరుణాకర్ ఎన్నిక య్యారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, మండల నాయకులకు ఈ సందర్భంగా కరుణాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

'అరెస్టులు అప్రజాస్వామికం'

చిన్నకోడూరు: సభకు వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులను అరెస్టులు చేయడం అప్రజాస్వామ్యమని ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దుర్గాచారి సోమవారం అన్నారు. మీరాకుమార్ బాధితులను పరామర్శించడానికే సభను నిర్వహించాలనుకున్నామన్నారు. కాగా, తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతుందని వారు విమర్శించారు.

'సమస్యలను పరిష్కరించాలి'

సిద్దిపేట అర్బన్: పట్టణంలోని నంబర్ వన్ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తరగతి గదులు, టాయిలెట్స్ సరిగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మధు, భరత్, పవన్, ప్రసాద్, మనోహర్ తదితరులు పాఠశాలను సందర్శించిన వారిలో ఉన్నారు.

నులి పురుగుల నివారణకు కృషిచేయాలి

● భూంపల్లి వైద్యుల సూచన



అవగాహన కల్పిస్తున్న డా.అరుణ్‌కుమార్

మిరుదొడ్డి: ప్రతి ఒక్కరూ నులి పురుగుల నివారణకు పాటు పడాలని భూంపల్లి పీహెచ్‌సీ వైద్యులు అరుణ్‌కుమార్ కోరారు. మంగళవారం మిరుదొడ్డి మోడల్ స్కూల్‌లో ఉపాధ్యా యులకు, ఆశా వర్కర్లకు, అంగన్‌వాడీలకు నులి పురుగుల నివారణపై అవ గాహన సదస్సు నిర్వ హించారు. 9నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు మిసెల్స్ రూబెల్లా వాక్సిన్‌ను ఆగస్టు 17నుంచి నెల రోజులపాటు, ఆగస్టు 10నుంచి 23 వరకు నులి పురుగుల నివారణ టీకాలను వేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రభుదాస్, హెచ్ఈవో వెంకటయ్య, హెచ్‌ఎ రమేశ్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

● పీడీఎస్‌యూ నాయకుల డిమాండ్

● తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా



ఆర్ఐకి వినతిపత్రాన్నిస్తున్న నాయకులు

చేర్యాల టౌన్: నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం చేర్యాల తహసీల్ కార్యాలయం ఎదుట పీడీఎస్‌యూ నాయకులు ధర్నా నిర్వహించారు. జిల్లా నాయకుడు అంది అశోక్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రైవేటు విద్యా సంస్థలు కనీస వసతులు కల్పించకుండా, సరైన విద్యార్హతలు లేని వారిచే విద్యార్థులకు బోధన అందిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఆర్ఐ రంజిత్‌రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో వినయ్, వెంకటేశ్, యాకూబ్, నవీన్, రాజు, ప్రకాశ్, అలికేశ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

● మిరుదొడ్డి మండల విద్యాధికారి ప్రభుదాస్



మిరుదొడ్డిలో మాట్లాడుతున్న ఎంఈవో ప్రభుదాస్

మిరుదొడ్డి: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని దుర్వినియోగం చేయకుండా, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మిరుదొడ్డి ఎంఈవో ప్రభుదాస్ సూచించారు. మంగళవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తె, మట్టెల పంపిణీ



పుస్తె, మట్టెలు అందజేస్తున్న నాయకులు

సిద్దిపేట కల్చరల్: సిద్దిపేటలోని కూరగాయల మార్కెట్ సమీపంలో నివాసముంటున్న నీలవ్వ, బాల్‌రాజ్ దంపతుల కుమార్తె మంజుల వివాహానికి వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పుస్తె, మట్టెలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన అలిగెందుల రమేశ్, సిద్దిపేటకు చెందిన బాలకిషన్‌ల సహకారంతో అందజేసినట్లు క్లబ్ జోన్ చైర్మన్ నవీన్‌కుమార్ తెలిపారు.

'అంబిటాస్'లో మైండ్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్

సిద్దిపేట మునిసిపాలిటీ: అంబిటాస్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం మైండ్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రపంచ రికార్డు గ్రహీత డాక్టర్ వేణుకుమార్‌చే విద్యార్థులకు జ్ఞాపకశక్తి, స్టడీ స్కిల్స్, స్పీడ్ రీడింగ్, మెమొరైజింగ్ లాంగ్ ఆన్సర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రామలింగారెడ్డి వైఖరి మార్చుకోవాలి

- దళితుల భూముల జోలికి రావొద్దు
- కేవీపీఎస్ నాయకులు

సిద్దిపేట అర్బన్: 'డబుల్' ఇళ్ల పేరిట దళితుల భూములు లక్కోవాలని చూస్తే సహించేది లేదని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి విజయేందర్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దళితులతో కలిసి పాత బస్టాండ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. గత ప్రభుత్వాలు దళితులకు కేటాయించిన భూమిని టీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కోవాలని చూడటం సమంజసం కాదన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే రామలింగారెడ్డి తర వైఖరి మార్చుకోకపోతే దళితులంతా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీను, గోపాలస్వామి, భాస్కర్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.




కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న, వినతిపత్రాన్నిస్తున్న కేవీపీఎస్ నాయకులు

నవోదయ శిక్షణకు పుస్తకాల వితరణ



విద్యార్థులకు మెటీరియల్‌ను అందిస్తున్న ఎంఈవో దేశిరెడ్డి

నంగునూరు: నవోదయ ప్రవేశ పరీక్షల శిక్షణను నంగునూరు మండలం జెర్రిపోతుల తండా ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో దేశిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. పాఠశాల హెచ్‌ఎం సంగు రామకృష్ణ విజ్ఞప్తి మేరకు సొంత ఖర్చులతో తండా విద్యార్థులకు ఎంఈవో నవోదయ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అంజిరెడ్డి, సీఆర్పీ అశోక్, ఉపాధ్యాయురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

మల్యాలలో స్పింక్లర్లు పంపిణి



స్పింక్లర్లు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్

చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలం మల్యాల గ్రామంలో మంగళవారం ఏఎంసీ, సొసైటీ చైర్మన్లు కుంట వెంకట్‌రెడ్డి, మూర్తి బాల్‌రెడ్డిలు స్పింక్లర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరుల సమస్యలను పరిష్కరించాలి

- ఎంబీసీ చైర్మన్‌ను కోరిన సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్

సిద్దిపేట కల్చరల్: ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌ను కుమ్మరి సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కట్కూరి రవీందర్ మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం దృష్టికి కుమ్మరుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కట్కూరి రవీందర్, దరిపల్లి శ్రీను, నాగరాజు, సాగర్, తిరుపతి, రమేశ్ తదితరులు ఎంబీసీ చైర్మన్‌ను కలిసి వారిలో ఉన్నారు.



ఎంబీసి చైర్మన్ శ్రీనివాస్‌తో రవీందర్ తదితరులు

కొనసాగుతున్న సభ్యత్వ నమోదు



విద్యార్థినికి సభ్యత్వ నమోదు రశీదునిస్తున్న నాయకులు

సిద్దిపేట రూరల్: సిద్దిపేట మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు మారెడ్డి రవీందర్‌రెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మెర్గు మహేశ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇర్కోడ్ మోడల్ స్కూల్, తోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆయనన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు శ్యాంయాదవ్, రామ్మోహన్, నాగరాజు, భిక్షపతి, రమేశ్, వంశీ, నవీన్ పాల్గొన్నారు.

పిల్లలకు తల్లి పాలు శ్రేష్టమైనవి

- జడ్పీ వైస్ చైర్మన్ సారయ్య



పౌష్టికాహారాన్ని అందజేస్తున్న సారయ్య

నంగునూరు: పిల్లలకు తల్లి పాలు శ్రేష్ఠమైనవని జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ లక్ష్మీ, అంగన్‌వాడీలు విజయ, శ్రీలత, లలిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పెద్దమాతరి బాబు మాదిగ

సిద్దిపేట టౌన్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పెద్దమాతరి బాబు మాదిగ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరవధిక దీక్షలో ఆయన మాట్లాడారు. కేంద్ర కేబినేట్ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నదని చెప్పినా బీజేపీ వెనుకడుగువేస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణకు సహకరించాలన్నారు. వర్గీకరణ తర్వాతే ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సాన్‌పల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్, నర్సింలు, బాలకిషన్, చంద్రం, రాములు, కనకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న పెద్దమాతరి బాబు

పిట్టలవాడలో 'డబుల్' లబ్ధిదారుల ఎంపిక

- హర్షం వ్యక్తంచేసిన కాలనీవాసులు



డ్రా తీసున్న మంత్రి ఓఎస్‌డీ బాల్‌రాజు, ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి

చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలం మందపల్లి మధిర పిట్టలవాడలో మంగళవారం మంత్రి ఓఎస్‌డీ బాల్‌రాజు, చిన్నకోడూరు ఎంపీపీ కూర మహేశ్వర్ రెడ్డి డబుల్ బెడ్ రూం లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేశారు. దీంతో పిట్టల వాడ ప్రజలు ఆనందంవ్యక్తం చేస్తూ మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

'నాన్ డిటెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి'

సిద్దిపేట రూరల్: కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో మార్పులు తెస్తూ పేదలకు విద్యను దూరం చేస్తున్నదని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమోక్రటిక్స్ స్టూడెంట్స్(ఏఐఎఫ్‌డీఎస్) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సతీష్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 5,8 తరగతుల్లో డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం సరికాదన్నారు. ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రామిచ్చారు. ఆయనవెంట ఫణింద్ర, అజయ్, అవినాష్, శరత్ తదితరులున్నారు.

సేంద్రియ ఎరువులతో సుస్థిర వ్యవసాయం

- వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త కరణ్

నంగునూరు: సేంద్రియ ఎరువులతోనే సుస్థిర వ్యవసాయమని వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త కరణ్ సూచించారు. మంగళవారం నంగునూరు మండలం మైసంపల్లిలో వ్యవసాయ శాఖ ఉద్యాన వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతో కలిగే నష్టాలను రైతులకు వివరించారు. సేంద్రియ పద్ధతులైన ఆవు మూత్రం, జీవామృతం, బీజామృతం, వేప కషాయాల వాడకం తయారీని వివరించారు. ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ సేద్యంపై శిక్షణనిస్తునట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏవో మోహన్, ఆత్మ పథకం బీటీఎం భవాని ప్రసాద్, సర్పంచ్ రాజెలయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో మోహన్

శ్రీవిజ్ఞాను అభినందించిన సెంట్ జాన్స్ టీచర్స్

సిద్దిపేట రూరల్: ప్రొఫెసర్ జయశంకర్ మెమోరియల్ తెలంగాణ స్టేట్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో రెండో స్థానం సాధించిన విద్యార్థిని డి.శ్రీవిజ్ఞాను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు. స్థానిక సెంట్‌జాన్స్ హైస్కూల్‌లో ఆమె 8వ తరగతి చదువుతున్నది.

హుస్నాబాద్ సినిమాలు

వెంకటేశ్వర - గౌతమ్‌నంద

వెంకటేశ్వర కళామందిర్ - మాయామాల్

విద్యుత్ సౌకర్యం కల్పించాలి

మద్దూరు: చీకట్లో మగ్గుతున్న ధర్మారం గ్రామ శివారు పిట్టల కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పిట్టల కాలనీని సందర్శించి కాలనీ వాసులతో మాట్లాడారు. పది సంవత్సరాల క్రితం కాలనీ ఏర్పడిందని నేటి వరకు విద్యుత్ సౌకర్యం కల్పించలేదన్నారు. నిత్యం కాలనీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, బాబు, పర్షు, యాదయ్య, చంద్రయ్య, పెంటయ్య, లస్మ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల హామీని అమలు చేయాలి

కోహెడ: సీఎం కేసీఆర్‌కు రాజకీయంగా పునర్జన్మనిచ్చిన కరీంనగర్‌కు ఇచ్చిన మాట ప్రకారం మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు సీఎం చేసింది ఏమీ లేదన్నారు. ఈ నెల 5వ తేదీ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆదే అంశంపై ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. అందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నమిలి కొండ శ్రీను, అబ్బాస్, బాను, సింగిరాల మహేష్, రవి, శ్రావణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

కోహెడ: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజా స్వామ్య పద్దతిలో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వేముల భరత్ అన్నారు. మంగళవారం ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. అనంతరం విలేకరులతోమాట్లాడుతు స్కాలర్ షిప్, ఫీజు రియంబర్సు మెంట్ కోసం శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులపై పెట్టన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలమైందన్నారు. కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్య పథకాన్ని అమలు చేస్తామన్న ప్రభుత్వ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. జూనియర్,డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక , ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన తెలపే హక్కు కాలరాస్తున్న 30 యాక్టును వెంటనే ఎత్తి వేయాలని లేక పోతే పెద్ద ఎత్తున ఉద్యమించివిద్యార్థుల సత్తాను చూపిస్తామని ఆయన హెచ్చరించారు. ఇందులో ఏబీవీపీ బాగ్ కన్వీనర్ కంది సత్యానారాయణరెడ్డి, సంపత్ నాయక్, సతీష్ తదితరులున్నారు.

నిస్వార్థ సేవతోనే గుర్తింపు

కోహెడ: నిస్వార్థంగా విధులు నిర్వహించే అధికారులను ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ అన్నారు. మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవీ విరమణ చేస్తున్న హుస్నాబాద్ మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ నారాయణను సానిక పాలకవర్గం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడరు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీహరి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, డైరెక్టర్లు రజినికాంత్‌రెడ్డి, మనోహర్, రాజిరెడ్డి, రాజేశ్వర్‌రావు, మనోహర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షోభంలో భవన నిర్మాణ రంగం

బెజ్జంకి: జీఎస్టీ విధానంతో ఇసుక, ఇనుము, సిమెంట్‌పై ఉన్న 18శాతం పన్ను 24శాతానికి చేరిందని, దీంతో భవన నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రేవంత్‌కుమార్ అన్నారు. మంగళవారం జెజ్జంకిలో భవన నిర్మాణ కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక వెల్ఫేర్ బోర్డులో రూ. 100 కోట్లు ఉన్నా కార్మికుల సంక్షేమానికి వినియోగించడం లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దామోదర్, సర్పంచ్ నర్సయ్య, ఎస్ఐ అభిలాష్, ఎంపీటీసీ లక్ష్మణ్, శ్రీపతి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, లింగం, చంద్రయ్య, సత్తయ్య, అంతయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

3వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

బెజ్జంకి: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నాయకులు చేపట్టిన నిరసన దీక్షలు బెజ్జంకిలో మూడో రోజుకు చేరాయి. మంగళవారం దీక్షలోని వారికి తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు వారినే విస్మరించడం దారుణమన్నారు. వర్గీకరణ న్యాయమైన పోరాటమన్నారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్, శంకర్, గంగారాం, పరుశరాం, ప్రవీణ్, ఎల్లయ్య, శ్రీనివాస్, బాబు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ దిశగా ప్రభుత్వం అడుగులు

ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

హుస్నాబాద్: దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్‌లు, రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వ్యక్తికీ ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వ పథకాలు ఉన్నాయన్నారు. అమ్మఒడి, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, పింఛన్లు, గొర్రెల పంపిణీ వంటి ఎన్నో పథకాలను సమర్థవంతంగా అములు చేస్తోందన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, నగరపంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఆర్డీఓ శంకర్‌కుమార్, ఎంపీపీ భూక్యమంగ, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, బొలిశెట్టి సుధాకర్, అన్వర్, ఇంద్రాల సారయ్య,చొప్పరి శ్రీనివాస్, రాంగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పిన్సిపాల్ నల్ల రాంచంద్రారెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, బీలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఆడబిడ్డకు వరం కల్యాణలక్ష్మి పథకం

అక్కన్నపేట: పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఓ వరమని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం అక్కన్నపేట తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 61 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, ఆర్డీఓ శంకర్‌కుమార్, తహసీల్దార్ తుల రామచందర్, సర్పంచులు జాగిరి వసంత, కొయ్యడ సృజన్‌కుమార్, వెల్దిశోభారాణి, బడుగు రామచందర్, ఎంపీటీసీలు కాసర్ల అశోక్‌బాబు, బండి సమ్మయ్య, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మ్యాక నారాయణ, నాయకులు ఎడబోయిన తిరుపతిరెడ్డి, కొడముంజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శీత్లా భవాని ఉత్సవాలు

కోహెడ: మండలంలోని చంద్రానాయక్ తండాలో శీత్లా భవాని ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. గిరిజనులు తమ ఆరాధ్య దైవం శీత్లా భవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు బాగా పండాలని, పాడి, జనం సుఖ సంతోషలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం దేవతలకు నైవేద్యం సమర్పించారు. వేడుకల్లో దసరానాయక్, నిత్యా నాయక్, టీజీవీఎస్ అధ్యక్షుడు లావుడ్య సురేందర్, నాయకులు హరసింగ్, లక్‌పతి నాయక్, రమేష్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి సేవలో గిరిజనులు

ట్రాక్టర్, డ్రైవర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

బెజ్జంకి: శ్రీలక్ష్మీనర్సింహ ట్రాక్టర్, డ్రైవర్ అ సోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మల్లేశం, కార్యదర్శిగా సందీప్, ప్రధాన కార్యదర్శిగా రాజు, ప్రచార కార్యదర్శులుగా స్వామి, కుమార్, కార్యవర్గ సభ్యులుగా దేవయ్య, అనిల్, నవీన్, చంద్రం, నరేష్, శంకర్‌ను ఎన్నుకున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బెజ్జంకి: మండలంలోని లక్ష్మీపూర్‌లో ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన రెడ్డి శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పాకాల కాంతమ్మ ట్రస్టు అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి రూ. 2వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్, దేవేందర్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలి

కోహెడ: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ శ్రీహరి పిలుపునిచ్చారు. మంగళవారం కోహెడలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రాంరెడ్డి, సీఈఓ మల్లికార్జున్, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, మణెమ్మ, రాజిరెడ్డి, సుజాత, రాజిరెడ్డి, కొండాల్‌రెడ్డిపాల్గొన్నారు.

మీ కోసం యువత ఆధ్వర్యంలో...

బెజ్జంకి: మండలంలోని బేగంపేటలో మీకోసం యువత ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, ఎస్ఐ అభిలాష్ పాల్గిన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుపచ్చ తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, నాయకులు పాపయ్య, లక్ష్మణ్, శేఖర్‌బాబు, సభ్యులు శ్రీకాంత్, సంతోష్, సుమంత్, శశాంక్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

చదరంగంలో రాణిస్తున్న నాలుగో తరగతి విద్యార్థి

హుస్నాబాద్ రూరల్: పట్టణంలోని సీవీ రామన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న వీ విష్ణువర్ధన్ అండర్ -19 విభాగం చదరంగం పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చాటుతున్నాడు. జూలై 29, 30న సిద్దిపేటలోని అంబిటస్ పాఠశాలలో జరిగిన తెలంగాణ స్టేట్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో విష్ణువర్ధన్ పాల్గొని సత్తాచాటాడు. మొత్తం 7రౌండ్లకు గాను 4రౌండ్లలో గెలుపొంది. ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. కొచింగ్ లేకుండా తమ పాఠశాల విద్యార్థి చదరంగం పోటీలో ప్రతిభ చాటడం సంతోషగా ఉందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డి అన్నారు. అనంతరం చిన్నారిని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు. విష్ణువర్ధన్ భవిష్యత్తులో చదరంగా రాణించి రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్షించారు. బాలుడికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు,



ప్రశంసా పత్రం అందుకుంటున్న విష్ణువర్ధన్

కోదండరాం యాత్రకు ఆటంకం కల్పించడం సరికాదు

హుస్నాబాద్ టౌన్: టీజేఏసీ చైర్మన్ కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్రకు ప్రభుత్వం ఆంక్షలు విధించడం, పోలీసులతో ఆటంకాలు కలిగించడం సరికాదని హుస్నాబాద్ టీజేఏసీ మండల చైర్మన్ మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వీఎల్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీజేఏసీ ప్రజల ఆకాంక్షలకు అనుగునంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కో చైర్మన్ రవీందర్, నాయకులు భూమయ్య, కోమురయ్య, మల్లేశం పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధన కేసీఆర్‌తోనే సాధ్యం

హుస్నాబాద్ టౌన్: తెలంగాణ కోసం చనిపోయిన విద్యార్థుల ఆశయ సాధన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడేళ్ల కాలంలో తెలంగాణ పునర్మిణానికి బంగారు బాటలు వేశారని ఆయన పేరొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

మద్దూరు: స్థానిక వసతిగృహ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కార్తీక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం వంటలను పరిశీలించారు. నాణ్యతలేని భోజనం పెడుతున్నారని, వార్డెన్లు అందుబాటులో ఉండడం తెలిపారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో శ్రీకర్, తిరుపతి, కిషన్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	ఫిదా
యాదగిరి	గౌతమ్‌నంద
తూప్రాన్	
వెంకటేశ్వర	గౌతమ్‌నంద

ప్రతిపక్షాలకు ప్రజా మద్దతు

- ఆందోళనలో టీఆర్ఎస్
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్



సమావేశంలో మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

గజ్వేల్ అర్బన్: ప్రతిపక్షాలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతుతో టీఆర్ఎస్ పార్టీ ఆందోళనలో పడిపోయిందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, సీనియర్ నాయకులు గుంటుకు మల్లేశం అన్నారు. మంగళవారం గజ్వేల్ ఆర్అండ్ బీ అతిథి గృహంలో వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామిక పాలనపై ప్రతిపక్షాలు ఉద్యమిస్తుంటే ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి టీఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. టీఆర్ఎస్‌కు చెందిన యువ నాయకుడి ఇలాఖాలో ఇసుక వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా నడుస్తోందన్నారు. కానీ ఆ నాయకునికి ప్రజల కన్నా ఇసుక వ్యాపారులే ఎక్కువైపోయారని, ప్రజలు అంతా గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు జూపల్లి లక్ష్మణ్, అజ్గర్, దుర్గి రాజు, బాల్‌రాజు, పవన్‌కుమార్, భాను, కృష్ణ, ఆంజనేయులు, పవన్‌కల్యాణ్, స్వామి తదితరులున్నారు.

పైప్‌లైన్ లీకేజీల సమాచారం ఇవ్వండి

గజ్వేల్ అర్బన్: మిషన్ భగీరథ పనుల్లో లీకేజీలు ఉంటే వెంటనే అధికారులకు సమాచారమివ్వాలని గడ ఎంపీడీవో జయదేవ్ ఆర్య సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిన్న మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పనుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి అధికారులకు సమాచారమిస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తారన్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు, డంపింగ్ యార్డుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో దామోదర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ సురేం దర్‌రెడ్డి పాల్గొన్నారు.

గొల్లకుర్మల సంక్షేమానికి పెద్దపీట



గొర్రెలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ రామచంద్రం

మర్కుక్/జగదేవ్‌పూర్: గొల్లకుర్మల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని జగదేవ్‌పూర్ జడ్పీటీసీ రామచంద్రం అన్నారు. మంగళవారం మర్కుక్ మండలం నర్సన్నపేటలో గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రెడ్డి, వీఆర్వో నర్సింలు, నాయకులు కిష్టారెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి

ములుగు: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని ఆ సంఘం ములుగు మండల అధ్యక్షుడు గుమ్మడి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మం డలంలోని బండతిమ్మాపూర్‌లో ముదిరా జ్ కులస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ముదిరాజ్‌ల కు సరిగ్గా అందడం లేదన్నారు. ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేస్తున్నా సొసైటీలను ఏర్పాటు చేయలేదని, వెంటనే ఈ ప్రక్రియ ను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్, ఉపా ధ్యక్షుడు రమేశ్,

సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడంపై హర్షం

మర్కుక్: సీఎం కేసీఆర్ దత్తత గ్రామమైన మర్కుక్ మండలం ఎర్రవల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు, గ్రామ నాయకులు బాల్‌రాజు, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ములుగులో...

ములుగు: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయడంతో ములుగు సబ్‌స్టేషన్‌లో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐఈయూ జిల్లా ఉపాధ్యక్షుడు సింగం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేసిన సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, గోపాల్, నర్సింలు, సంతోష్, బాబు, శ్రీనివాస్, స్వామి, గణేశ్, మహేశ్ తదితరులున్నారు.





ఎర్రవల్లి, ములుగు సబ్‌స్టేషన్లలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

మొక్కల సంరక్షణ బాధ్యత విద్యార్థులదే

వర్గల్: విద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్, జడ్పీటీసీ పోచయ్య సూచించారు. మంగళవారం వర్గల్ నవోదయ విద్యాలయంలో విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటిన మొక్కలు వృద్ధి చెందేదాకా సంరక్షించాలన్నారు. ఇందుకోసం ఒక్కో విద్యార్థి ఒక్కో మొక్కను దత్తత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో రాము లు, నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న ప్రజాప్రతినిధులు

రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎస్‌వీఎన్ విద్యార్థుల ప్రతిభ



బాలికను అభినందిస్తున్న ఎంఈవో

జగదేవ్‌పూర్: రాష్ట్రస్థాయి మినీ సబ్ జూనియర్ అండర్-10 సాఫ్ట్‌బాల్ పోటీల్లో జగదేవ్‌పూర్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎస్వీఎన్ పాఠశాలకు చెందిన తేజస్వినీ, వాణి ఉమ్మడి మెదక్ జిల్లా తరపున ఆడి ప్రథమ స్థానాన్ని కైవం చేసుకున్నారు. అలాగే బాలుర విభాగంలో ఎస్వీఎన్ పాఠశాలకు చెందిన భార్గవసాయి, రాఘవేంద్ర, సూర్యతేజ పాల్గొని ప్రతిభ కనబరిచారు. మంగళవారం ఎంఈవో ఉదయ్‌భాస్కర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్సింలు, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు రామస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ హబ్‌లో సమస్యలను పరిష్కరించాలి

గజ్వేల్ రూరల్: పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్ కోరారు. ఈ విషయమై మంగళవారం ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ఎడ్యుకేషన్ రాష్ట్రానికే ఆదర్శమని చెబుతున్నా అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్, చంద్రశేఖర్, భాస్కర్, మహేశ్, రాజేశ్,, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ గుంతలతో ఇబ్బందులు

గజ్వేల్ అర్బన్: మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం గుంతలు తవ్వారు. పైపులు పరిచారు. కానీ పూడ్చడం మరిచారు. దీంతో పక్కనే ఉన్న మురుగు కాలువ నుంచి నీరు గుంతలోకి చేరింది. రెండు నెలలుగా పరిస్థితి ఇలాగే ఉంది. దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఈ విషయంపై నగర పంచాయతీ అధికారులకు ఇప్పటికే మూడు సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికలుఉ ఆరోపించారు. వెంటనే గుంతలను పూడ్చాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పలువురు హెచ్చరించారు.



గుంతలోకి చేరిన మురుగునీరు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఎంపీడీవో దిలీప్‌కుమార్

ములుగు: ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో దిలీప్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ రుణాలు విడుదల చేయడం జరిగిందని, 2017-18సంవత్సరానికి రాష్ట్రంలోని 54కోట్ల 18లక్షల రుణాలను 2003మంది లబ్ధిదారులకు ఇచ్చేందుకు ప్రణాళికలు విడుదల చేయడం జరిగిందన్నారు. లక్ష రూపాయల వరకు తీసుకున్న వారికి 80శాతం, రెండు క్షలకు 70శాతం, 3లక్షల పైగా తీసుకున్న వారికి 60శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే ఎస్సీ అభ్యర్థులు 21నుంచి 50సంవత్సరాలలోపు వయస్సు ఉండి, వార్షికాదాయం లక్షా 50వేలు, పట్టణ ప్రాంతం వారు 2లక్షల కలిగి ఉండాలని, ఇదివరకెప్పుడూ లబ్ధి పొందని అభ్యర్థులే అర్హులని, ఈ నెల 15లోపు దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం

ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు

గజ్వేల్ అర్బన్: విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఎన్ఎస్ఎస్ దోహదం చేస్తుందని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వేంసాని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ అనే అంశంపై ఒక్క రోజు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో ఉన్న దేశభక్తిని బయటికి తీయడంతో పాటు నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదం చేస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీపీపీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్, కళాశాల అధ్యాపకులు రమేశ్‌బాబు, యాదగిరి, రమేశ్, వీరారెడ్డి, మాలిక్, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అప్పుడు రోడ్లపై అమ్మకాలు..

ఇప్పుడు షెడ్లలో విక్రయాలు

- గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ పరిధిలోని పాతూర్ చౌరస్తాలో రైతుల మార్కెట్
- ఆహ్లాదకర వాతావరణంలో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు
- మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవే కారణం
- మంత్రికి జీవితాంతం రుణపడి ఉంటామంటున్న రైతులు


మార్కెట్‌లో కూరగాయలు కొంటున్న వినియోగదారులు

గజ్వేల్‌అర్బన్: ఆరుగాలం కష్టపడి పండించిన కూరగాయలను మొన్నటి వరకు రైతులు రోడ్డుపైనే అమ్ముకోవాల్సి వచ్చేది. రాజీవ్‌రహదారిపై వెళ్లే వారికి తాజా కూరగాయలను విక్రయిస్తూ ఉండేవారు. ప్రమాదకరంగా బతుకుపోరాటం సాగిస్తున్న చిరు రైతులపై రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పెద్ద మనసుతో కరుణ చూపారు. ఏడు నెలల క్రితం గజ్వేల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి రూ.29 లక్షలను విడుదల చేయించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ పరిధిలోని పాతూర్ చౌరస్తాలో మొదట షెడ్లు వేయిస్తే చాలనుకున్న అధికారులు అంత మేరకే ప్రభుత్వానికి నివేదిక పంపించారు. కానీ షెడ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ఇబ్బందులు ఏర్పడతాయని గుర్తించిన మంత్రి ఎన్ని నిధులైనా ఫర్వాలేదని భావించారు. అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులు ప్రత్యేక చొరవతో షెడ్లతో పాటు మక్కకంకులు కాల్చడానికి, విక్రయించడానికి ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా తాగునీటికి ఆర్వో ప్లాంట్, చిన్నారుల కోసం ఆటవస్తువులు కల్పించారు. క్యాంటీన్‌కు ప్రత్యేక గది, మరుగుదొడ్లు, పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. మహిళా రైతు కూరగాయలు విక్రయించే మైనపు బొమ్మతో విద్యుత్‌దీపాల మధ్య మార్కెట్ వెలిగిపోతుంది. దీనిని జూలై 26న ప్రారంభించారు.

నీడపట్టున ఉండి అమ్మకాలు

చిరు రైతులంతా కూరగాయాలను నీడపట్టున ఉండి అమ్ముకుంటున్నారు. ఎంతో ఆనందం మధ్య విక్రయాలు చేస్తున్నారు. గతంలో తాగునీటికి వారికి ఇబ్బందులు తలెత్తేవి. మరుగుదొడ్లు లేక ఇబ్బందులు కలిగేవి. కానీ ప్రస్తుతం అన్నింటినీ అందుబాటులోకి తీసుకువచ్చిన మంత్రి హరీశ్‌రావుకు జీవితాంతం రుణపడి ఉంటామని రైతులు పేర్కొన్నారు. అంతేకాకుండా గతంలో కంటే అధిక సంఖ్యలోనే వాహనదారులు మార్కెట్‌కు వస్తున్నారని వ్యాపారులుతెలిపారు.

సంతోషంగా ఉంది



గతంలో ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతూ మక్కకంకులు అమ్ముకునే వాళ్లం. రోడ్డుపై వాహనాలు వెళ్తూ, వస్తూ ఉంటే దుమ్ము మాపై పడేది. కానీ ఇప్పుడు నీడపట్టున, దుమ్ము లేకుండా విక్రయాలు చేపడుతున్నాం. ఎంతో సంతోషంగా ఉంది. అంతేకాకుండా మంత్రి హరీశ్‌రావు మార్కెట్ ప్రారంభించిన నాటి నుంచి వారం రోజుల్లో రెండు సార్లు మా సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. ఇంత చొరవ తీసుకుంటున్న మంత్రికి, ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటాం.

- కనకయ్య, రైతు

ఆందోళన నుంచి ఆనందంలోకి వచ్చినట్లుంది



రోడ్డుపై ఎప్పుడు ఏమవుతుందోనన్న ఆందోళన నుంచి ఆనందంలోకి వచ్చినట్లుంది. నీడపట్టునకు వచ్చి అన్ని సౌకర్యాల మధ్య విక్రయాలు చేసుకుంటున్నాం. మాకు భరోసా కల్పించి అన్ని సౌకర్యాలు కల్పించిన మంత్రి హరీశ్‌రావు వెంటే మేము ఉంటాం. ఇంత మంచి మంత్రి ఉండడం, మా గురించి ప్రత్యేకంగా ఆలోచించడం చాలా ఆనందకరం. మహిళలమంతా సంతోషంగా ఉన్నాం.

- పద్మ, మహిళా రైతు


వర్షాల్లేక చిలప్‌చెడ్ మండలం జగ్గంపేటలో బీళ్లుగా మారిన పంట పొలాలు


చిలప్‌చెడ్ మండలం జగ్గంపేటలో వాడిపోతున్న మొక్కజొన్న పైరు


దుబ్బాక వ్యవసాయ డివిజన్‌పరిధిలోని చందాపూర్‌లో ఎండిపోయిన రావులచెరువు


నీరు లేక బోసిపోయిన నర్సాపూర్ మండలం హన్మంతాపూర్ సమీపంలో చెరువు

ఈ సారి వర్షాకాలం ప్రారంభంలో వరుణుడు అందరినీ ఆనందపరిచాడు. వానలు మస్తుగా పడతాయన్నట్టు భరోసా ఇచ్చాడు. అన్నదాతలంతా సంతోషంతో సాగు ప్రారంభించారు. ఆ తర్వాత వరుణుడు ముఖం చాటేశాడు. రైతుల ఆశలన్నింటినీ ఆవిరి చేస్తున్నాడు. కరువు విలయతాండవం చేస్తోంది. చెరువులు, బోర్లు ఎండిపోయాయి. పైర్లన్నీ వాడుముఖం పట్టాయి. కళావిహీనంగా దర్శనమిస్తోన్న తమపై కనికరం చూపమంటూ వేడుకుంటున్నాయి చెరువులు, కుంటలు. ఒక్కసారొచ్చి పలకరించిపో అన్నట్లుగా ప్రాథేయపడుతున్నాయి పైర్లు. ఇక అన్నదాతలంతా కళ్లలో నీరు దాచుకుని.. గుండెల్లో బాధను దిగమింగుకుని ఆశగా వరుణుడి రాక కోసం వేచిచూస్తున్నారు.

కరువు.. దరువు

- ఖరీఫ్‌కు కష్టాలు
- ప్రారంభంలో జోరుగా వర్షాలు
- అంతటా సాగు చేపట్టిన అన్నదాతలు
- తర్వాత ముఖం చాటేసిన వరుణుడు
- వేసవిని తలపిస్తున్న వాతావరణం
- పదిరోజులుగా జాడ లేని వర్షం
- ఎండిపోయిన చెరువులు, కుంటలు
- అడుగంటిన భూగర్భజలాలు
- వాడిపోతున్న వరి మొక్కజొన్న, పత్తి తదితర పైర్లు
- వర్షం కోసం రైతుల ఎదురు చూపు
- వాన రాకపోతే ఈ సారీ కష్టాలే

నర్సాపూర్: వర్షాకాలం మొదట్లో బాగా వర్షాలు పడటంతో గతంలో కంటే అధికంగా ఈ ఖరీఫ్‌లో సాగు చేయడానికి రైతులు సిద్ధమయ్యారు. మండలంలో ఖరీఫ్‌లో వరి సాధారణ విస్తీర్ణం 5900 ఎకరాలు కాగా ఇప్పటికీ 3500 ఎకరాల వరకు సాగు చేశారు. మొక్కజొన్న సాగు విస్తీర్ణం 2600ఎకరాలు కాగా 2350 ఎకరాలు సాగు చేశారు. జూన్‌లో వర్షాలు తరుచు పడటంతో నర్సాపూర్ మండలంలో 187.7 మిమీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 182 మి.మీ నమోదైంది. దీంతో రైతులు ముమ్మరంగా వ్యవసాయ పనులు ప్రారంభించారు. జూలై వచ్చాక వరుణుడు రైతులతో ఆడుకుంటున్నాడు. జూలైలో 236.9మి.మీ వర్షం నమోదు కావాల్సి ఉండగా 215 మి.మీ మాత్రమే నమోదైంది. జూలై 20వ తేదీన కొద్దిపాటి వర్షం పడింది. ఇక ఆ తర్వాత నుంచి నర్సాపూర్ ప్రాంతంలో చుక్క వర్షం పడలేదు. ఇప్పటికీ మండలంలోని ఏ చెరువులోకి నీరు వచ్చిన దాఖలాలు లేవు. బోర్లలో భూగర్భజలాలు అడుగంటాయి. పైగా ప్రభుత్వం 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండటంతో అవసరమున్నా లేకున్నా అదేపనిగా బోర్లు నడుస్తుండటంతో భూగర్భంలో ఉన్న కాస్త నీరు కూడా పూర్తిగా లేకుండా పోయే ప్రమాదముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వర్షాలపై ఆధారపడి వేసిన పంటలు ఇప్పటికే వాడిపోయే దశకు వచ్చాయి. మొక్కజొన్న పంట దెబ్బతినే ప్రమాదముందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.


దుబ్బాక వ్యవసాయ డివిజన్‌పరిధిలోని చందాపూర్‌లో వర్షాలు లేక ఎండిపోతున్న మొక్కజొన్నచేను

పంటలు ఎండిపోతున్నాయ్!

తొగుట: దుబ్బాక వ్యవసాయ డివిజన్ పరిధిలో సకాలంలో వర్షాలు కురియక భూగర్భజలాలు అడుగంటిపోయాయి. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. మొక్కజొన్న, పత్తి, వరి పంటలను కాపాడుకోవడం కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారు. దుబ్బాక వ్యవసాయ డివిజన్ పరిధిలోని దుబ్బాక, మిరుదొడ్డి, దౌల్తాబాద్, మండలాల్లో అధికారిక లెక్కల ప్రకారం సుమారు 7,520 హెక్టార్లలో వరి, 21,180 హెకార్లలో మొక్కజొన్న, 4880 హెక్టార్లకు పత్తి, 2 వేల హెక్టార్లలో కంది, కూరగాయల పంటలను రైతులు సాగుచేశారు. తొగుట మండలంలో 1890 హెక్టార్లలో వరి, 5200 హెక్టార్లలో మొక్కజొన్న, 1410 హెక్టార్లలో పత్తి, 350 హెకార్లలో కంది, కూరగాయల పంటలు సాగుచేశారు. ఈ సారి జూన్‌లో సగటున 110 మిల్లీ మీటర్ల వర్షపాతం కురియాల్సి ఉండగా 220 మిల్లీ మీటర్ల వర్షపాతం కురిసింది. జులైలో 220 మిల్లి మీటర్ల వర్షపాతం కురియాల్సి ఉండగా కేవలం 139 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా చెరువులు, కుంటల్లోకి చుక్కనీరు రాకపోవడంతో రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మరో వైపు ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో బోరుబావులలో నీరు అడుగంటి పోతుంది. ఇప్పటికే రైతులు వేసిన పంటలు 30 శాతం దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారుల అంచనా. పది రోజుల వరకు ఇదే పరిస్థితి కొనసాగితే 90 శాతానికి చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు.


చిలప్‌చెడ్ మండలం గౌతాపూర్‌లో నీరు లేక ఎండిపోయిన చెరువు


నర్సాపూర్‌లోని రామచంద్రాపూర్ చెరువులో కొద్దిపాటి నీరు


దుబ్బాక వ్యవసాయ డివిజన్‌పరిధిలోని ఏటిగడ్డ కిష్టాపూర్‌లో ఎండిన మొక్కజొన్నచేను


చందాపూర్‌లో నీరులేక ఎండిపోయిన రావులచెరువు

ఎడారుల్లా మారిన చెరువులు, కుంటలు

చిలప్‌చెడ్: వర్షాకాలం మొదలై రెండు నెలలు పూర్తయినా అనుకున్న మేర వర్షాలు కురియకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అంతటా చెరువులన్నీ ఎడారుల్లా దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ రికార్డుల ప్రకారం మేలో 28 మి.మీ వర్షం కురియాల్సి ఉండగా 4.4మి.మీ మాత్రమే కురిసింది. జూన్‌లో 228 మి.మీ టర్లకు 67.7 మి.మీ కురిసింది. జూలైలో 279మి.మీ కురియాల్సి ఉండగా, 142.6 మి.మీటర్లు మాత్రమే కురిసింది. దీంతో పంటలపై తీవ్ర వర్షాభావ ప్రభావం ఏర్పడింది.

ఎండిపోయిన చెరువులు, కుంటలు

వర్షాలు కురువని కారణంగా చెరువుల్లో, కుంటల్లో నీరు లేక బీటలు వారాయి. గతేడాది కురిసిన వర్షం నీరు ఎండకాలంలో కాస్తోకూస్తో ఉండగా వర్షాకాలంలో మాత్రం నీరు లేక చెరువులు బోసిపోతున్నాయి. ఇది వరకు కనీసం 30 నుంచి 50శాతం చెరువుల్లో నీరు ఉండేది కానీ ఈ ఏడాది పరిస్థితి దారుణంగా మారింది.

అడుగంటిన భూగర్భజలాలు

చెరువుల కింద పంటలు పండినా, పండకున్నా బోరుబావుల వద్ద తప్పకుండా పండుతాయన్న నమ్మకం రైతులకు ఉంది. కానీ ఈ ఏడాది భిన్నంగా మారింది. సరైన వర్షాలు లేనందున చాలా బోర్లలో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. ఐదు ఎకరాలు పండించే రైతు సైతం ఒక టిన్నర నుంచి రెండు ఎకరాలు సాగు చేస్తున్నాడు.

ఎండిపోతున్న పంటలు

మండల పరిధిలో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు సాగు చేశారు. వర్షాలు లేక మొక్కజొన్న వాడిపోగా, వరిచేళ్లు బీటలు వారుతున్నాయి.

వర్షాల కోసం పూజలు

మండల పరిధిలోని గౌతాపూర్, సోమక్కపేట తదితర గ్రామాల్లోని ప్రజలు వర్షాలు కురువాలని పూజలు నిర్వహించారు. గౌతాపూర్‌లో కప్పను ఊరేగిస్తూ గడపగడపకు నిండు బిందెతో అభిషేకం చేస్తూ ఊరేగించారు. సోమక్కపేటలో శివుడు, గణపతి దేవుళ్లకు పాలాభిషేకం, జలాభిషేకాలు నిర్వహించారు. వర్షాలు కురవాలని రైతులు మొక్కని దేవుడు లేడు. మరి ఇప్పటికైనా వరుణుడు కరుణిస్తాడో లేదో.

పెట్టుబడి వస్తదో రాదోనని భయం వేస్తుంది



నాకు భూమి సరిగ్గా లేన్నందున వేరే వాళ్ల బోరుబావి వద్ద బటాయికి తీసుకొని సాగు చేస్తున్నా. నాల్గు ఎకరాలు నాటు వేయాల్సి ఉండగా, రెండు ఎకరాలు మాత్రమే వేశాం. అయినప్పటికీ బోరు మరీ తక్కువ పోస్తుండటంతో వేసిన పంట కూడా పండుతదో లేదో అనుమానంగా ఉంది. పెట్టిన పెట్టుబడి కూడా వస్తదో రాదో అని భయం వేస్తుంది.

- నర్సింలు, రైతు, జగ్గంపేట

వర్షాలు పడకపోతే తిండి కూడా కరువే



ఈ సారి వర్షాలు కురియకుంటే పంటలు పండక తిండి గింజలు కూడా కరువైటట్టే ఉంది. ఎందుకంటే చెరువు కింద కాకపోయినా బోర్ల దగ్గరైనా పండుతాయన్న నమ్మకం ఉండేది. వర్షాలు లేక ఆ బోర్లు కూడా సరిగ్గా పని చేయడం లేదు.

- శ్రీరాములు, రైతు , చిలప్‌చెడ్

వ్యవసాయ పనులే లేవు



వర్షాలు కురిసి ఉంటే పొలం పనులకు ఎవరైనా పిలిచే వారు. దీంతో చేతినిండా పని ఉండేది. వానలు పడకపోవడం వల్ల వ్యవసాయ పనులు ఎక్కువగా లేన్నందున ఇప్పుడు పనులు లేక ఖాళీగా ఉన్నాం. వర్షాలు పడితేనే మాకు పనులు దొరుకుతాయి.

- దుర్గదాస్, రైతు, జగ్గంపేట

50 శాతం కూడా నమోదు కాని వర్షం



ఈ ఖరీఫ్ సీజన్‌లో కురువాల్సిన వర్షంలో 50శాతం కూడా నమోదు కాలేదు. దాన్ని ద్వారా మండల పరిధిలో ఆశించిన సాగు విస్తీర్ణం లేదు. బోర్లపై ఆధార పడ్డ వారు కూడా తక్కువ మొత్తంలో సాగు చేస్తున్నారు. ఇకపై వర్షాలు కురిస్తేనే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది.

- ఏవో రాజు

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరొటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : **ఎ**
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: **సి**
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: **డి**
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: **సి**
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: **బి**



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: **ఎ**
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: --------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరతనాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: **బి**
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: **సి**
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: **డి**
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: **బి**
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: **ఎ**
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: **డి**
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: **ఎ**
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: **డి**
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: **బి**
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: **డి**
వివరణ: మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహు: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: **సి**
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: **ఎ**
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
